RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 17 ఏప్రిల్ 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:268

# ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు
# మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం

### బిల్లుకు అనుకూలంగా 251, వ్యతిరేకంగా 185 ఓట్లు
### బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని పార్టీలకు ప్రధాని విజ్ఞప్తి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (న్యూస్ పల్స్) పార్లమెంటు ప్రత్యేక సమావేశాల సందర్భంగా లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లు , నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించే శక్తులను దేశంలోని మహిళలు ఎన్నటికీ క్షమించరని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఎవరైతే ఈ బిల్లును అడ్డుకుంటారో, వారు సుదీర్ఘకాలం పాటు భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అని ఆయన హెచ్చరించారు. గతంలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే ఏ విషయంలోనైనా అడ్డుపడిన ఏ ఒక్కరినీ మహిళలు వదిలిపెట్టలేదని ఆయన గుర్తు చేశారు131 రాజ్యాంగ సవరణ బిల్లును అర్జున్ మేఘ్వాల్ ప్రవేశపెట్టగా.. డీలిమిటేషన్ బిల్లును హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టారు. అంతకుముందు రాజ్యాంగ సవరణ బిల్లుపై లోక్‌సభలో చర్చ సాగింది.

మిగతా 2లో

# మహిళా బిల్లుపై మాటల యుద్ధం
## అమిత్ షా వర్సెస్ వేణుగోపాల్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (న్యూస్ పల్స్) పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల వేదికగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులపై సమగ్ర చర్చ జరగాలని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేయగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దానికి ధీటుగా బదులిచ్చారు. సభలో బిల్లులు ప్రవేశపెట్టిన అనంతరం స్పీకర్ ఓం బిర్లా సమక్షంలో ఈ ఆసక్తికర చర్చ చోటుచేసుకుంది.బిల్లులపై చర్చా సమయంలో కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యంపై ఆయన నిలదీస్తూ, “2024లోనే ఈ రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదు?” అని ప్రశ్నించారు. తాము 2023లోనే ఈ బిల్లుకు బేషరతుగా మద్దతు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ, అప్పట్లో ప్రభుత్వం ఎందుకు ముందడుగు వేయలేదని ఆక్షేపించారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని హైజాక్ చేస్తోందని ఆయన మండిపడ్డారు. అన్ని బిల్లులపై సభ్యులకు పూర్తి స్థాయిలో మాట్లాడే అవకాశం కల్పించాలని స్పీకర్‌ను కోరారు.కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే జోక్యం చేసుకున్నారు. బిల్లు ఇంకా సభ ముందుకు పూర్తిస్థాయిలో రాకముందే చర్చ ఎలా మొదలుపెడతారని ఆయన ప్రశ్నించారు. “బిల్లు ప్రవేశపెట్టకముందే ప్రశ్నలు సంధించడం ఏంటి? ముందుగా బిల్లును సభలో ప్రవేశపెట్టనివ్వండి, ఆ తర్వాత సభ్యులు తమ అభిప్రాయాలను నిరభ్యంతరంగా చెప్పవచ్చు” అని కౌంటర్ ఇచ్చారు. పార్లమెంటరీ నిబంధనలను గుర్తు చేస్తూ, రూల్ 72 ప్రకారం బిల్లు ప్రవేశపెట్టాక ప్రతి సభ్యుడు తన సందేహాలను లేవనెత్తవచ్చని, అప్పుడు ప్రతి ఒక్క ప్రశ్నకూ ప్రభుత్వం తరపున తాము సమాధానం ఇస్తామని అమిత్ షా స్పష్టం చేశారు.ఈ పరిణామాలతో పార్లమెంట్‌లో చర్చ అత్యంత వేడెక్కింది. మహిళా బిల్లుతో పాటు డీలిమిటేషన్ ప్రక్రియపై కూడా విపక్షాలు తమ గళం వినిపించేందుకు సిద్ధమవుతుండటంతో, రాబోయే మూడు రోజుల సమావేశాలు అత్యంత కీలకంగా మారనున్నాయి.

# రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

### తనపై నమ్మకంతో కాంగ్రెస్ అవకాశం ఇచ్చిందన్న నరేందర్ రెడ్డి
### తెలంగాణ హక్కులపై సభలో పోరాటం చేస్తానని వెల్లడి
### ప్రమాణ స్వీకారం చేసిన కొత్తగా ఎన్నికైన సభ్యులు



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేం నరేందర్ రెడ్డి ఈరోజు రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల పలువురు నేతలు రాజ్యసభకు ఎన్నికైన విషయం తెలిసిందే. కొత్తగా ఎన్నికైన సభ్యులు ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం, వేం నరేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తన మీద నమ్మకంతో రాజ్యసభ ఎంపీగా అవకాశం ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ ప్రజలు, సమస్యలు, రాష్ట్ర హక్కులు, రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి పార్లమెంటులో పోరాటం చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల వికాసం, అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, తెలంగాణ నుంచి ఎన్నికైన మరో కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వీ తదితరులు కూడా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు.

# తెలంగాణలో కేవలం ౯ లోక్సభ ఎంపీ సీట్లు పెంపు

### ఏపీలో 25 నుండి 38కి పెంపు

న్యూఢిల్లీడిలిమిటేషన్ లో తెలంగాణ లో కేవలం తొమ్మిది లోక్ సభ ఎంపి సీట్లు పెరగనున్నాయి. తెలంగాణలో 17 నుండి 26కి, ఏపీలో 25 నుండి 38కి, కర్ణాటకలో 28 నుంచి 42కి, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి లోక్సభ ఎంపీ సీట్లు పెరగనున్నాయి. దక్షిణాదిలో జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని, ప్రతిపక్షాలు అవస్తవాలు ప్రచారం చేస్తున్నారని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

### ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో రాష్ట్రం ‘అవకాశాల ఖని’
### ఏటా వృద్ధి రేటు 30 శాతం, ఎగుమతుల్లో 103 శాతం నమోదు
### ‘యూఎస్ నేషనల్ కాలేజ్ వార్’ ప్రతినిధుల భేటీలో
### మంత్రి శ్రీధర్ బాబు

ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో గురువారం ‘యూఎస్ నేషనల్ కాలేజ్ వార్’ బృంద సభ్యులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ ‘మేడిన్ తెలంగాణ’ మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగం(ఏరోస్పేస్; డిఫెన్స్, స్పేస్)లో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, డస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని,



బీడీఎల్,ఆర్ సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇవీ కాకుండా... ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్ఎంఈలు ‘తెలంగాణ బ్రాండ్’ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ఫైనాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత ‘కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ’గా హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా ఐదుసార్లు ‘బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్’ అవార్డును గెలుచుకుని ‘గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్’లో తెలంగాణ ఒక శక్తిమంతమైన కేంద్రంగా మారిందన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు అవసరమైన ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీజీ ఐపాస్ ద్వారా 15 నుంచి 30 రోజుల్లోగా అనుమతులు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన ‘రెడీ టూ స్కిల్ వర్క్ ఫోర్స్’ను అందిస్తున్నామన్నారు. పెట్టుబడులకు మాత్రమే కాదు, సాంకేతికత, పరిశోధన, తయారీ, నైపుణ్యాభివృద్ధిలో అమెరికాకు ఒక నమ్మకమైన దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామిగా నిలిచేందుకు ‘తెలంగాణ’ సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, అడ్వాన్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, స్పేస్ టెక్నాలజీ తదితర రంగాల్లో అమెరికా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు. ‘తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, రాబోయే రోజుల్లో ఆ దిశగా అడుగులు వేస్తాం. అమెరికా – – తెలంగాణ మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు చొరవ చూపుతాం’ అని స్టేట్ డిపార్ట్ మెంట్ మినిస్టర్ కౌన్సిలర్ పాల్ నరైన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ ఫ్రాంక్ ఒకటా(నేవీ), రెనో బామ్‌ఫోర్డ్(డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ జాన్ కయాంగ్యాంగ్(ఆర్మీ), రెబెక్కా కింగ్(డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ మైఖేల్ కూబ్(ఎయిర్ నేషనల్ గార్డ్), జోస్ సలాస్(డిఫెన్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఏజెన్సీ), టీజీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ శివధర్ రెడ్డి కి లేఖ రాసిన మంత్రి
## పొన్నం ప్రభాకర్



పార్లమెంట్ లో తెలంగాణ విభజన పై భారత్ పాకిస్థాన్ తో పోల్చుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పై చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్న మంత్రి పొన్నం ప్రభాకర్..

తెలంగాణ ఏర్పాటు అనేది ఇక్కడి ప్రజల న్యాయమైన ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, ఒక ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ ఫలితంగా జరిగింది.

దీనిని భారతదేశపు బాధాకరమైన, హింసాత్మక విభజనతో పోల్చడం ఆ ప్రక్రియ యొక్క పవిత్రతను తగ్గించడమే కాక, తెలంగాణ ప్రజల మనోభావాలను విస్మరించినట్లు అవుతుందన్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఇటువంటి ప్రకటనలు ప్రజా సామరస్యాన్ని దెబ్బతీయడానికి, ప్రాంతీయ కలహాలను పెంచడానికి, చారిత్రక మరియు రాజ్యాంగ వాస్తవాలను వక్రీకరించడానికి అవకాశం ఉందన్న మంత్రి పొన్నం ప్రభాకర్

తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి మరియు ప్రజా శాంతి, సామరస్యాలను కాపాడటానికి, ఈ విషయాన్ని పరిశీలించి, చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డీజీపీ నీ కోరిన మంత్రి పొన్నం ప్రభాకర్.

# బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మ దహనం చేసిన ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు





**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** గాంధీభవన్ బయట తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్ అవిర్భావంతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మ దహనం చేసిన ఖైరతాబాద్ (హైదరాబాద్ సెంట్రల్) అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ మరియు టీమ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్ అవిర్భావంతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మ దహనం చేయబడింది.తెలంగాణ అస్తిత్వం కోసం, హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో సాగిన పోరాటాన్ని దేశ విభజనతో పోల్చడం బీజేపీ కుసంస్కారానికి నిదర్శనం. పార్లమెంట్ సాక్షిగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడం తీవ్రంగా ఖండించదగిన విషయం. వెంటనే బీజేపీ పార్టీ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.తెలంగాణ రాష్ట్రం అనేది ఎన్నో సంవత్సరాల పోరాటం మరియు విస్తృత సంప్రదింపుల ఫలితంగా సోనియా గాంధీ నాయకత్వంలో యూపీఏ ప్రభుత్వ కాలంలో ఏర్పడింది. ఇది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం. ఈ చరిత్రను వక్రీకరించే ఏ ప్రయత్నమూ అసహ్యకరం.అలాంటి అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీ నాయకులపై తెలంగాణ నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం సిగ్గుచేటు.బీజేపీ నాయకులను తెలంగాణలో అడుగు పెట్టనివ్వమని గట్టిగా హెచ్చరిస్తున్నాం. ఈకార్యక్రమంలో మోత రోహిత్ ముదిరాజ్ డీసీసీ అధ్యక్షుడు, ఖైరతాబాద్‌జిల్లా ఇంఛార్జ్ బి.సౌజన్య గౌడ్ ,పరమేశ్వరీ సింగ్ , శ్రీకాంత్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

17 ఏప్రిల్ 2026 శుక్రవారం

# ట్రంప్ ఇంట రచ్చ మొదలు

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన నాటినుంచీ ఆయన పట్టిందల్లా వివాదమే అవుతున్నది. ఇంటాబయటా ఆయన నిర్ణయాలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. 'అమెరికా గ్రేట్ ఎగైన్' అంటూ అగ్రరాజ్యం పగ్గాలు అందుకున్న ట్రంప్ 'అమెరికాను గ్రేట్ చేయకపోయినా ఫర్వాలేదు, ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలుకుబడి తగ్గించకపోతే చాలు!' అనే పరిస్థితి ఏర్పడింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు ఇన్నాళ్లు శత్రువులకు మాత్రమే నచ్చలేదు. కానీ ఇప్పుడు సొంత దేశంలోని వారికి కూడా ఇష్టం లేదని తెలుస్తోంది. ఆసియా దేశాలకు చమురు సరఫరా కోసం కీలకంగా ఉన్న హర్మోజ్ జల సంధిని దిగ్బంధం చేస్తున్నట్లు ఇటీవల ట్రంపు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ నిర్ణయం పై కొన్ని మిత్ర దేశాలతో సహా అమెరికా సైన్యం కూడా వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. అసలు సైన్యం ఎందుకు వ్యతిరేకిస్తుంది? ట్రంప్ హర్మోజ్ దిగ్బంధంపై మిత్ర దేశాలు ఏమంటున్నాయి?ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య రగిలిన చిచ్చుతో అమెరికా ఎంట్రీ ఇచ్చి యుద్ధ వాతావరణన్ని నెలకొల్పింది. ఇప్పటికే ఇరాన్ పై ఎన్నో రకాల దాడులు చేసిన అమెరికా ఆ తర్వాత ఆ దేశ సుప్రీం లీడర్ ను అంతం చేసిన విషయం తెలిసిందే. అయితే యురేనియం పై ఆధిపత్యం తమది ఉండాలన్న అమెరికా కు ఇరాన్ వ్యతిరేకంగా నిలుస్తూ గట్టి పోరాటాన్ని చేస్తోంది. కొన్ని రోజులుగా సాగిన యుద్ధం తర్వాత ఏప్రిల్ 11న పాకిస్థాన్లోని ఇస్లామాబాదులో ఇరాన్, అమెరికా నేతల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. అయితే ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఆసియా దేశాలకు కీలక రవాణా మార్గం అయిన హర్మోజ్ జల సంధిని తమ ఆధీనంలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించాడు.అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమ వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం మోపారు.ఆ తర్వాత ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధానికి దిగారు. మిత్రులు, శత్రువులన్న తేడా లేకుండా అందరిపై భారీగా టారిఫ్లు విధించారు. వీటిని అమెరికా ఫెడరల్ కోర్టు కొట్టేయడంతో అమెరికా అధ్యక్షుడికి సొంత దేశంలో చుక్కెదురైంది. ఆ తర్వాత డ్రగ్ మాఫియాను నడుపుతున్నారన్న ఆరోపణలపై ఏకంగా వెనెజువెలా దేశాధినేతను రాత్రికిరాత్రి అరెస్టు చేశారు. అనంతరం పశ్చియాసియాలో పోరుకు ఆజ్యం పోశారుఇరాన్ను రెండు వారాల్లోపు అదుపులోకి తీసుకుంటానని భావించిన ట్రంప్ ఎంతకీ పైచెయ్యి సాధించకపోవడం, రోజూ వేల కోట్ల రూపాయల నష్టం వస్తుండటంతో ఐదు రోజుల విరామాన్ని ప్రకటించారు. ఆ తర్వాత విజయం తమదేనని స్వయంగా ప్రకటించుకొని శాంతి చర్చలకు మొగ్గుచూపారు. ఈ నేపథ్యంలో ఇరాన్పై యుద్ధం చేయాలన్న ట్రంప్ నిర్ణయంపై సొంత దేశంలోనే తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పైకి వేరే కారణాలు చెప్తున్నప్పటికీ యుద్ధం వద్దని వారించినందుకే అటార్నీ జనరల్ పామ్ బొండిని, అంతకుముందు హోంల్యాండ్ సెక్యూరిటీ చీఫ్ క్రిస్టీ నోయిమ్ను పదవి నుంచి తప్పించారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. అంతేకాదు, ఇరాన్ యుద్ధాన్ని మొదటినుంచి వ్యతిరేకిస్తున్న ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చివరికి శాంతి చర్చలకు నాయకత్వం వహించాల్సి వచ్చిందని చెబుతున్నారు. ఎడతెగని యుద్ధం వల్ల అమెరికాకు భారీగా నష్టం వాటిల్లుతున్నదని అమెరికన్లు విమర్శిస్తున్నారు. 'నో కింగ్స్' నిరసనలు వెల్లువెత్తిన విషయం విదితమే. 54 శాతం మంది అమెరికన్లు ఈ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నట్టు ఇటీవల ఇప్సాస్ రాయిటర్స్ సర్వేలో వెల్లడవడం అందుకు నిదర్శనం. 24 శాతం ట్రంప్ చర్యను సమర్థించగా, 22 శాతం దీనిపై స్పందించడానికీ విముఖత చూపారట. అధికార రిపబ్లికన్ పార్టీలోనూ 46 శాతం మంది ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని తేలడం గమనార్హం.రాన్ ఈ జలసంధి పై తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. కొన్ని దేశాలకు చెందిన నౌకలను వెళ్లకుండా ఆపుతోంది. ఆయా దేశాలు టోల్ ఫీజు కడితేనే విడిచిపెడుతోంది. అయితే భారత్ తో సహా కొన్ని మిత్ర దేశాలకు ఇరాన్ ఎలాంటి ఫీజు లేకుండా నౌకలను విడిచిపెడుతోంది. ఈ సమయంలో ట్రంప్ ఎలాంటి నౌకలు వెళ్లకుండా చేస్తామని.. పూర్తిగా దిగ్బంధం చేసినట్లు చెప్పాడు. అయితే ఈ నిర్ణయం పై సొంత దేశ సైనిక అధికారులు వ్యతిరేకత తెలుపుతున్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఒక సమస్య తొలగి పోవాలంటే పరిష్కారం గురించి ఆలోచించాలి. కానీ ట్రంప్ కొత్త సమస్యను సృష్టించడంతో ప్రపంచం అల్లకల్లోలంగా మారబోతుంది. ఇప్పటికే ఇరాన్ ను అమెరికా ఎన్నో రకాలుగా దాడులు చేసి ముప్పు తిప్పలు పెడుతున్నా.. ఎలాంటి భయాందోళన చెందడం లేదు. కానీ ఇప్పుడు ట్రంపు తీసుకునే నిర్ణయంతో మిత్రదేశాలు కూడా వ్యతిరేకంగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది.కొన్ని వర్గాల వారి వస్తున్న సమాచారం మేరకు గల్ఫ్ దేశాలైన కువైట్ వంటివి అమెరికాకు మిత్ర దేశంగా ఉన్నా కూడా.. ట్రంప్ తీసుకునే నిర్ణయాలపై వ్యతిరేకంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో నేరుగా ఇరాన్తో చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు కొందరు చెబుతున్నారు. ఇలా అమెరికాకు మిత్ర దేశాలుగా ఉన్నవి.. నేరుగా ఇరాన్తో చర్చలు జరిపి సఫలం అయితే అప్పుడు అమెరికా ఒంటరిగా మారే అవకాశం ఉంది. మరోవైపు అమెరికాలోని డాలర్ వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం కూడా ఉందని తెలుస్తోంది.ఇది ఇలా ఉండగా హర్మోజ్ జలసంధిని తాము దిగ్బంధం చేశామని చెబుతున్నా కూడా.. అమెరికన్ సైనిక బలగాలు ఇప్పటివరకు ఈ జల సంధి కి చేరుకోలేదన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్తో రెండో విడత చర్చలు ఉన్నట్లు ట్రంపు ప్రకటించడంతో.. అమెరికన్ సైనికులకు అయోమయంగా మారినట్లు తెలుస్తోంది. సొంత ప్రజలే వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఇకపై అయినా ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారేమో వేచిచూడాలి.

# ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం

మొదటి పేజీ తరువాయి

బిల్లుపై చర్చించాలా వద్దా అనే దానిపై విపక్షాలు డివిజన్ కోరడంతో ఓటింగ్ జరిగింది. బిల్లుపై చర్చకు 207 మంది సభ్యులు మద్దతు తెలిపారు. బిల్లును వ్యతిరేకిస్తూ 126 మంది ఓటేశారు. ఓటింగ్ సమయంలో సభలో 333 మంది ఎంపీలు ఉన్నారు. మెజార్టీ సభ్యులు మద్దతు తెలపడంతో బిల్లు ప్రవేశపెట్టేందుకు మార్గం సుగమమైంది. అనంతరం రాజ్యాంగ సవరణ బిల్లును, డీలిమిటేషన్ బిల్లును లోక్ సభలో ప్రవేశ పెట్టారు. చర్చను ప్రారంభించిన న్యాయశాఖమంత్రి మేఘ్వాల్.. పార్లమెంటు చరిత్రలో లిఖించదగిన రోజు ఇది .. అని పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి మోదీ సర్కార్ కట్టుబడి ఉంటుందన్నారు. 40 ఏళ్ల తర్వాత మోదీ నేతృత్వంలో మహిళా బిల్లు పాసైందని.. ఇప్పుడు అదే స్ఫూర్తితో చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయన్నారు.మహిళా రిజర్వేషన్లు అనేది ప్రభుత్వం ఇచ్చే బహుమతి కాదని, అది వారి హక్కు అని ఆ స్పష్టం చేశారు. సుమారు 25-30 ఏళ్ల క్రితమే ఈ ఆలోచన వచ్చినా, అమలులో జరిగిన ఆలస్యాన్ని ప్రధాని ప్రస్తావించారు. ఆనాడే దీనిని అమలు చేసి ఉంటే బాగుండేదని, అయితే ఇప్పుడు దీనిని ఒక పరిణతి చెందిన దశకు తీసుకువచ్చామని చెప్పారు. దశాబ్దాలుగా మహిళలకు దక్కాల్సిన ఈ గౌరవాన్ని ఆలస్యం చేసినందుకు, ఇప్పుడు దీనిని ఆమోదించడం ద్వారా ఆ తప్పులను సరిదిద్దుకునే అవకాశం లభించిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం మదర్ ఆఫ్ డెమొక్రసీ అని ప్రధాని అభివర్ణించారు. కాలక్రమేణా అవసరాలకు అనుగుణంగా చట్టాలను మెరుగుపరచుకోవడమే ప్రజాస్వామ్య సౌందర్యమని ఆయన చెప్పారు. వేల ఏళ్ల మన ప్రజాస్వామ్య ప్రయాణంలో, సగం జనాభాకు నిర్ణయాధికారంలో భాగస్వామ్యం కల్పించడం ద్వారా ఈ ప్రయాణానికి కొత్త కోణాన్ని అద్దే పవిత్ర అవకాశం ఈ సభకు లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపైనా మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నామన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ ఒకటేనని..ఉత్తరాది, దక్షిణాది తేడాలు లేవన్నారు. నియోజకవర్గాల పునర్విభజన అనగానే కొంత మంది విభజన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం అనే తేడాలు లేవని అందరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నామన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు క్రెడిట్ తమకు అవసరం లేదని.. విపక్షాలకే ఇస్తామన్నారు. వారికి ప్రచారం చేయిస్తానన్నారు. పేపర్లలో ప్రకటన ఇస్తానని హామీ ఇస్తానన్నారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్... రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026, డీలిమిటేషన్ బిల్లు, 2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2026లను సభ ముందు ఉంచారు. అయితే, ఈ బిల్లును ప్రవేశపెట్టే సమయంలో విపక్షాలు మూజువాణి ఓటింగ్ను అంగీకరించలేదు. ఓట్ల విభజన (డివిజన్)కు పట్టుబట్టడంతో సభలో ఓటింగ్ నిర్వహించాల్సి వచ్చింది.బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 251 ఓట్లు, వ్యతిరేకంగా 185 ఓట్లు పోలైనట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సాధారణంగా లోక్సభలో మూజువాణి ఓటు ద్వారానే తీర్మానాలు ఆమోదిస్తారు. కానీ, ఫలితంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు సభ్యుల కోరిక మేరకు డివిజన్ నిర్వహిస్తారు. ఆటోమేటిక్ ఓట్ రికార్డర్ వ్యవస్థ ద్వారా ఈ ప్రక్రియను పూర్తిచేశారు. ఆ తర్వాత ఓటు స్లిప్పుల ద్వారా జరిగిన ఓటింగ్లో మొత్తం 333 మంది సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, పార్టీలు ఈ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. వికసిత భారత్ ఏ2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో మహిళా రిజర్వేషన్లు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. గతంలో ఈ బిల్లును వ్యతిరేకించిన వారికి మహిళా ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని ఆయన వ్యాఖ్యానించారు.

డీలిమిటేషన్ బిల్లును తాము వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్. రాజ్యాంగాన్ని ఈ ప్రభుత్వం హైజాక్ చేస్తోందని ఆరోపించి వేణుగోపాల్.. 2024లో 33% రిజర్వేషన్ను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిల్లు పెట్టేందుకు ఇంత తొందర ఎందుకు అని ప్రశ్నించారు ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్. జనగణన చేస్తే కులగణన లెక్కలూ బయటకు వస్తాయని.. కుల రిజర్వేషన్లను తప్పించుకునేందుకే బిల్లు పెడుతున్నారు ఆరోపించారు.జనగణనతోపాటు కులగణన జరుగుతుందన్నారు అమిత్షా. కొంతమంది ముస్లిం మహిళల రిజర్వేషన్ గురించి మాట్లాడుతున్నారని అయితే మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని ఎక్కడా లేదన్నారు. సమాజ్వాదీ పార్టీ తన పార్టీ టికెట్లు మొత్తం ముస్లిం మహిళలకే ఇచ్చుకున్నా కూడా తమకు అభ్యంతరం లేదన్నారు..123 ఫిఖ యాక్ట్కు ఈ బిల్లు వ్యతిరేకమన్నారు ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఈ బిల్లును తమ పార్టీ వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ సవరణలు రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించింది డీఎంకే. ఇవి శాండ్విచ్ బిల్లులని విమర్శించారు ఆ పార్టీ ఎంపీ బాలు..లోక్సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా.. మూడు బిల్లులపై 12 గంటలపాటు చర్చ జరగనుంది. అవసరమైతే స్పీకర్ సమయాన్ని పొడిగించవచ్చు అని కేంద్రం పేర్కొంది.

డీలిమిటేషన్ బిల్లుపై తమిళనాడులో నిరసనలు..

డీలిమిటేషన్ బిల్లుపై తమిళనాడులో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని.. ఉత్తరాది రాష్ట్రాల లాభపడతాయని ఆరోపిస్తున్నారు. ఆఓఐ ఆధ్వర్యంలో నల్ల దుస్తులతో? నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. నమక్కల్లో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే. స్టాలిన్ నల్ల దుస్తులు ధరించి నల్ల జెండా ఎగరవేశారు. అంతేకాకుండా డీలిమిటేషన్ బిల్లు ప్రతిని కూడా దహనం చేసి వ్యతిరేకతను వ్యక్తం చేశారు. లోక్సభతో పాటు రాష్ట్రాల శాసనసభల స్థానాలను మార్చేందుకు ఉద్దేశించిన ఈ డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని స్టాలిన్ ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు ఈ బిల్లు తీరని నష్టం చేకూరుస్తుందని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడేందుకు ఈ డీలిమిటేషన్ చట్టాన్ని తక్షణమే వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం ఆపబోమని స్టాలిన్ కేంద్ర ప్రభుత్వాన్నిహెచ్చరించారు.ఇక టీవీకే అధినేత విజయ్ కూడా డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించారు. ఈ బిల్లుతో తమిళనాడు రాష్ట్రం నష్టపోతుందన్నారు. తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుతో ఎవరికీ నష్టం లేదు, మహిళలకు 272 సీట్లు లభిస్తాయి: కేంద్రమంత్రి

మహిళా రిజర్వేషన్ బిల్లుతో ఎవరికీ నష్టం జరగదని, ఈ బిల్లు ద్వారా లోక్ సభలో మహిళలకు 272 సీట్లు లభిస్తాయని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్ వాల్ తెలిపారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు వీలుగా కేంద్రం మూడు బిల్లులను లోక్ సభలో ప్రవేశపెట్టింది. అనంతరం వీటిపై చర్చ ప్రారంభించారు.అర్జున్ రామ్ మేఘ్ వాల్ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ల అమలుతో ఏ రాష్ట్రానికి లేదా ఏ పురుషుడికి నష్టం జరగబోదని స్పష్టం చేశారు. పార్లమెంటు చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అన్నారు. మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. కొన్ని బిల్లులను భవిష్యత్తు తరాలు మరవలేవని, అందులో ఈ బిల్లు ఉంటుందని అన్నారు.ఆర్టికల్ 368 ద్వారా ప్రజలకు ఉపయోగకరమైన నిర్ణయాలు తీసుకోవడానికి పార్లమెంటుకు రాజ్యాంగం శక్తిని ఇచ్చిందని అన్నారు. అందులో భాగంగానే మూడు బిల్లులను ప్రవేశపెట్టామని తెలిపారు. లోక్ సభ స్థానాలను 50 శాతం పెంచేలా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందని అన్నారు. లోక్ సభ స్థానాలు 815కు పెరుగుతాయని, అప్పుడు మహిళలకు 272 స్థానాలు వస్తాయని అన్నారు. మహిళల కోటాలోనే ఎస్సీ, ఎస్టీలకు ఉపకోటా లభిస్తుందని తెలిపారు.

రేవంత్ కామెంట్స్ పై తేజస్వీ సెటైర్లు

డీలిమిటేషన్పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వితండవాదం చేస్తున్నారని, ఆయన చెబుతున్నది విని తెలంగాణ ప్రజలు కూడా నవ్వుతున్నారని బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య అన్నారు. రాష్ట్రాల జీఎస్డీపీ ఆధారంగా లోక్ సభ సీట్ల సంఖ్యను పెంచాలన్న రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై ఆయన మండిపడ్డారు. సీట్ల పెంపునకు, జీఎస్డీపీ ముడిపెట్టాలన్న తెలంగాణ సీఎం సలహా అత్యంత మూర్ఖంగా ఉందని అన్నారు. అసలు ఆయనకు ఆ సలహా ఎవరిచ్చారో కానీ అందరూ నవ్వుతున్నారని చురక అంటించారు.లోక్ సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీలిమిటేషన్తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న విపక్ష పార్టీలు, దక్షిణాది పార్టీల వ్యాఖ్యలను సూర్య తప్పుబట్టారు. డీలిమిటేషన్పై విపక్షాల వాదన అర్థరహితంగా ఉందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు.డీలిమిటేషన్పై ప్రతిపక్షాలు దక్షిణాది రాష్ట్రాల ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల ఆదాయం అనేది ప్రతి సంవత్సరం మారుతుందని తెలిపారు. దానిని డీలిమిటేషన్కు ప్రాతిపదికగా తీసుకోవాలని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. ఆదాయం ప్రకారం ఓట్లు లేదా ప్రాతినిధ్యం ఇవ్వాలనుకుంటే దేశంలో అత్యధిక ఆదాయం ఉన్న అంబానీకి లక్ష ఓట్లు ఇవ్వవలసి వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్ బిల్లును పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు కూడా మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడానికే చూస్తున్నాయని అన్నారు. డీలిమిటేషన్ను సాకుగా చూపి మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వేగంగా అమలు చేద్దామంటే విపక్షాలు యూటర్న్ తీసుకుంటున్నాయని అన్నారు.కాంగ్రెస్ నాడు అత్యంత దారుణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను విభజించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన విభజన బ్రిటిష్ వారి కంటే దారుణంగా ఉందని అన్నారు. ఏపీ, తెలంగాణ విభజనను కాంగ్రెస్ పాకిస్థాన్, భారత్ విభజనతో పోల్చారు. విభజన సమయంలో కాంగ్రెస్ అనుసరించిన విధానం వల్ల రెండు రాష్ట్రాల మధ్య నేటికీ ఘర్షణ వాతావరణం నెలకొందని అన్నారు.

రిజర్వేషన్ల పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి లేదన్న గౌరవ్ గొగోయ్

మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్తో ముడిపెట్టడం వెనుక కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ లోక్సభ ఉపనేత గౌరవ్ గొగోయ్ ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా లోక్సభలో జరిగిన చర్చలో ఆయన పాల్గొని, ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నిజంగా అధికారం కట్టబెట్టాలనే ఆలోచన ఉంటే, ఎటువంటి నిబంధనలు లేకుండా వెంటనే ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.గతంలో యూపీఏ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో ప్రయత్నించిందని, కానీ ఇప్పుడు కేంద్రం సాకులు వెతుకుతూ కాలయాపన చేస్తోందని గొగోయ్ మండిపడ్డారు. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే రిజర్వేషన్లు అమలులోకి వస్తాయనే మెలిక పెట్టడం ద్వారా మహిళలకు తక్షణమే దక్కాల్సిన హక్కులను ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. ఈ తరహా నిబంధనలు సామాజిక న్యాయానికి విరుద్ధమని, ఇది కేవలం గందరగోళం సృష్టించే ప్రయత్నమేనని ఆయన వ్యాఖ్యానించారు.మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పించకపోవడాన్ని గౌరవ్ గొగోయ్ తీవ్రంగా తప్పుబట్టారు. రిజర్వేషన్లలో అన్ని వర్గాల మహిళలకు ప్రాతినిధ్యం ఉన్నప్పుడే అది సమగ్రమైన బిల్లు అనిపించుకుంటుందని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేపట్టడం ద్వారా కొన్ని రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రానికి నారీ శక్తిపై నిజమైన గౌరవం ఉంటే, ఎటువంటి షరతులు లేకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. దీనిపై విపక్షాల తరపున పార్లమెంట్లో తమ పోరాటం కొనసాగుతుందని గొగోయ్ తేల్చి చెప్పారు.

వ్యతిరేకిస్తున్నామన్న ఒవైసీ

పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును మజ్లిస్ పార్టీ వ్యతిరేకించింది. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఈ రోజు మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. సభలో వివిధ పార్టీలు డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించాయి. మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించారు.ఈ బిల్లును నిరసిస్తూ ఆయన సాహిర్ లుధియాన్వి రాసిన ఒక కవితను లోక్ సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లును సభలో ప్రవేశపెట్టడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఈ చర్య మహిళా రిజర్వేషన్కు సంబంధించినది కాదని, ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆరోపించారు. ఈ బిల్లు జనాభా ఎక్కువగా ఉన్నరాష్ట్రాలకు మరింత అధికారం ఇస్తుందని అన్నారు.డీలిమిటేషన్ బిల్లుపై ఆయన మాట్లాడుతూ, బిల్లు ప్రజాస్వామ్య, సమాఖ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఉందని విమర్శించారు. దక్షిణాది ప్రాంతాలకు సభలో ప్రాతినిధ్యం లేకుండా ఈ బిల్లు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే సహా వివిధ పార్టీలు వ్యతిరేకించాయి.

## స్వల్ప నష్టాల్లో ముగిసిన సూచీలు

ముంబై, ఏప్రిల్ 16 (న్యూస్ పల్స్) దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. రోజులో అధిక భాగం లాభాల్లో కొనసాగినప్పటికీ, చివరి గంటల్లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో గరిష్ఠ స్థాయిల నుంచి కిందకు జారాయి. బ్యాంకింగ్, ఆటో రంగాల షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాలు సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 122.56 పాయింట్లు నష్టపోయి 77,988.68 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 34.55 పాయింట్లు తగ్గి 24,196.75 వద్ద ముగిసింది.అమెరికా, ఇరాన్ మధ్య జరగనున్న చర్చలపై నెలకొన్న అనిశ్చితితో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. ప్రధాన సూచీలు నష్టపోయినప్పటికీ, బ్రాడర్ మార్కెట్లు మాత్రం రాణించాయి. నిఫ్టీ మిడ్క్యాప్ ఇండెక్స్ 0.63 శాతం, స్మాల్క్యాప్ ఇండెక్స్ 0.83 శాతం చొప్పున లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, మెటల్, ఐటీ సూచీలు లాభాలను ఆర్జించగా, ప్రైవేట్ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు నష్టాలను చవిచూశాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఓఎన్జీసీ, హెచ్డీఎఫ్సీ లైఫ్ షేర్లు నిఫ్టీలో టాప్ లూజర్లుగా నిలిచాయి.టెక్నికల్ పరంగా, నిఫ్టీ 24,300 పాయింట్ల నిరోధక స్థాయిని అధిగమించలేకపోయిందని నిపుణులు చెబుతున్నారు.

# నారీశక్తి వందన్ అధినియం దేశ చరిత్రలో ఒక కీలక మైలురాయి.

### బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు




నారీశక్తి వందన్ అధినియం దేశ చరిత్రలో ఒక కీలక మైలురాయి అని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. చందానగర్ లో మీడియాతో మాట్లాడుతూ ఇది గతంలోనే కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే లక్ష్యంతో ఈ చట్టాన్ని తీసుకువచ్చాం. మహిళల రాజకీయ సాధికారతను మరింత బలపరచాలనే దృఢసంకల్పంతో, 2029 నుంచి ఈ చట్టాన్ని అమలు చేయాలనే సవరణను కూడా మోదీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిందన్నారు.. దీనితో పాటు డీలిమిటేషన్ ప్రక్రియను కూడా ముందుకు తీసుకువస్తున్నాం. ఎన్నో సంవత్సరాలుగా మహిళలు కలగంటున్న సమాన ప్రతినిధిత్వం ఈ చట్టంతో సాకారం కాబోతోంది.

ఈ చారిత్రక నిర్ణయం సందర్భంగా తెలంగాణ మహిళల తరఫున, రాష్ట్ర ప్రజల తరఫున ప్రధాని నరేంద్ర మోదీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అదే విధంగా తెలంగాణలోని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మహిళల సాధికారతకు ఇది ఒక కొత్త దిశను చూపించే నిర్ణయం అని నేను నమ్ముతున్నాను.

2008లో మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీసుకురావడానికి ప్రయత్నించింది. అయితే ఆ సమయంలో వారి మిత్రపక్షాలైన జనతాదళ్, ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీలు పార్లమెంట్‌లో బిల్లు ప్రతులను చించివేసి ఈ చట్టాన్ని అడ్డుకున్నాయి. అలాంటి పరిస్థితుల్లో కూడా అప్పటి కాంగ్రెస్ నాయకత్వం, ముఖ్యంగా సోనియా గాంధీ గారు, స్పష్టమైన వైఖరిని వ్యక్తం చేయలేదు. అంతకుముందు రాజీవ్ గాంధీ గారు మహిళా రిజర్వేషన్లు తీసుకువస్తామని హామీ ఇచ్చినా, ఆ హామీ అమలు కాలేదు.

ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రవర్తనను గమనిస్తే, వారు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉన్నట్టుగా స్పష్టంగా కనిపిస్తోంది. కొత్తకొత్త ప్రతిపాదనల పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తూ, మహిళా రిజర్వేషన్ల అమలును అడ్డుకోవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ, ఇండీ అలయెన్స్ పార్టీలువ్యవహరిస్తున్నాయని విమర్శించారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ఈ చట్టం సాధ్యమైంది. 2029 నుంచి ఇది అమల్లోకి రావడం దేశ రాజకీయాల్లో మహిళల పాత్రను విస్తృతంగా పెంచుతుంది. దేశ జనాభా 140 కోట్లకు చేరిన నేపథ్యంలో, సీట్ల సంఖ్యను కూడా సుమారు 50 శాతం మేరకు పెంచే అవకాశం కల్పిస్తోంది. అందులో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా సరైన ప్రాతినిధ్యం సాధ్యం అవుతుంది.

ఈ చట్టం వల్ల ఏ రాష్ట్రానికైనా, ఏ ప్రాంతానికైనా నష్టం జరుగుతుందనే ప్రచారం పూర్తిగా తప్పుడు ప్రచారం మాత్రమే. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మకూడదని కోరుతున్నాను. మహిళల సాధికారత కోసం తీసుకువచ్చిన ఈ చారిత్రక నిర్ణయంతో మహిళళకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం కలుగుతుందన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో మంచి వారికి ఆకాశం ఇవ్వండి



హైదరబాద్ ఏప్రిల్ 16 నామినేటెడ్ పదవుల్లో మంచి వారికి ఆకాశం ఇవ్వండిఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ కోరారు.

ఈ మేరకు ఏ ఐ సి సి ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను హైదరాబాదులోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు

నామినేటెడ్ పదవుల్లో మంచి వారికి పార్టీకి పనిచేసిన వారితోపాటు ఇతర పార్టీల నుంచి మద్దతిచ్చిన వారికి కూడా మరియు వివిధ రంగాల్లో సేవ చేసిన సేవా దృక్పథం ఉన్నవారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజా సంక్షేమానికి కృషి చేసే వారికి అవకాశం ఇవ్వాలని కోరారు.

ఈ సందర్భంగా ఆమె చేస్తున్న సేవను ప్రత్యేకంగా ఆమె క్రమశిక్షణను, నిరాడంబరతను కొనియాడారు . వీరబొమ్మ రమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కూడా మేడమ్ ని కలిసి వినతి పత్రం సమర్పించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు

## ఘనంగా మంత్రి అడ్లూరి సతీమణి కాంతా కుమారి జన్మదిన వేడుకలు



హైద్రాబాద్ ఏప్రిల్ 16 రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి దార కాంతి కుమారి జన్మదిన వేడుకలు మంత్రుల సముదాయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కాంతి కుమారి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ వేడుకల్లో ధర్మపురి నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది గాజుల విజయ్ కుమార్, పి.ఆర్.ఓ అమృత్, పి.ఏలు ఎలుక రాజు యాదవ్, షిండే రవి కుమార్, మహంకాళి అశోక్, అడ్లూరి హరీశ్వర్, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సేవాభావంతో ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి సాధ్యమని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దైవభక్తి, ధర్మబద్ధతతో జీవిస్తేనే నిజమైన సంతోషం లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సహకారం కీలకమని, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత రంగాల్లో మరింత చైతన్యం అవసరమని పిలుపునిచ్చారు. యువత సమాజ నిర్మాణంలో ముందుండాలని, గ్రామాభివృద్ధిలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా కాంతి కుమారి ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎండల్లోనూ ఇంద్రకీలాద్రి పటిష్టతపై ముమ్మరంగా సాగుతున్న ఔఎఖీఓ శాస్త్రవేత్తల అధ్యయనం?

ఇంద్రకీలాద్రి,ఏప్రిల్ 16: ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన కొండ చరియల పటిష్టతపై శాస్త్రీయ అధ్యయనం చేయడానికి వచ్చిన బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ (ఔఎఖీఓ) శాస్త్రవేత్తల బృందం తమ క్షేత్రస్థాయి పరిశోధనలను ముమ్మరం చేసింది. ఈ సాంకేతిక బృందం ఈ నెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఇక్కడ సమగ్ర సర్వే నిర్వహించనుంది.?తీవ్ర ఉష్ణోగ్రతల మధ్య అకుంఠిత దీక్ష:ప్రస్తుతం విజయవాడ 'బ్లేజ్ వాడ'ను తలపిస్తూ అత్యధిక ఉష్ణోగ్రతలతో నిప్పులు చెరుగుతున్నప్పటికీ, భక్తుల భద్రతే ధ్యేయంగా ఔఎఖీఓ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో అకుంఠిత దీక్షతో పని చేస్తున్నారు. రెండవ రోజైన ఈ రోజు, కొండలైట్ (ఐష్ట్రనీనిటజీశ్రీతిబివ) రాతి స్వరూపంతో కూడిన ఇంద్రకీలాద్రిపై, హెచ్చు ఉష్ణోగ్రతల వల్ల రాళ్లలో కలిగే మార్పులను మరియు వాటి పటుత్వాన్ని ఈ బృందం నిశితంగా పరిశీలిస్తోంది.

## ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం



నిజామాబాద్ ఏప్రిల్ 16 వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని వినాయక్ నగర్ లో శ్రీ పంచ5 ముఖ ఆంజనేయ స్వామి ఆలయప్రాంగణము లోశ్రీ వాసుదేవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారద రాజేశ్వర్ దంపతులు మరియు శంకర్ కమల పర్యవేక్షణలో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప, దీప ,నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించి మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను స్థాపన చేయ దలచినామని , కోటిలో 90 లక్షల శివలింగాలను భక్తులతో చేయించడం, స్థాపన చేయడము జరిగినదని ,ఇంకా 10 లక్షలు లింగాలు చేయవలసి ఉన్నవని మరియు ఆసక్తి గల మహిళా బృందం వారు7416770841 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. ఈ కార్యక్రమంలో శ్రీ వాసుదేవా సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారదా రాజేశ్వర్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రదోషకాల శివార్చన పార్థివలింగార్చన మిక్కిలి గొప్పదని దాని ప్రాశస్త్యం గురించి చెప్పినారు.. మరియు బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మ ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. దేవాలయ పరిసర కాలిని వాసులు మరియు రుద్రంగి ప్రవీణ్, కొండ అశోక్ , శోభ అనసూయ ,తదితరులు ద్వాదశ జ్యోతిర్లింగ మందిర భూదానానికి సహకరిస్తామని అన్నారు. అని శర్మ తెలిపారు.

## మహిళా రిజర్వేషన్ల పేరిట దొడ్డి దారిలో దొరసానులను చట్టసభల్లో కూర్చోబెట్టే కేంద్ర

### చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు కాకుండా మహిళా రిజర్వేషన్ల ఎలా సాధ్యం

### బీసీ మహిళలకు సబ్ కోటా లేని మహిళా రిజర్వేషన్లు అర్థరహితం

### బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్

హైద్రాబాద్ ఏప్రిల్ 16 చట్టసభల్లో బీసీ లకు (Backward Classes) రిజర్వేషన్లు ఖరారు కాకుండా మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడం సామాజిక న్యాయానికి విరుద్ధమని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ తీవ్రంగా ఆక్షేపించారు.




బీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా లేకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే, అది బీసీ వర్గాలపై తీవ్రమైన శాపంలా మారనుందని ఆయన పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా "దొడ్డి దారిలో దొరసానులను" చట్టసభల్లో కూర్చోబెట్టే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ముందుగా చట్టసభల్లో కనీసం 27% బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణ ద్వారా ఖరారు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న జనగణన అనంతరం నిర్ధారితమయ్యే బీసీ జనాభా శాతానికి అనుగుణంగా రాజకీయ రిజర్వేషన్ల పంపిణీ జరగాలని స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అమలు చేస్తున్న విధంగా హారిజాంటల్ పద్ధతిలో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా, నేరుగా వర్టికల్ విధానంలో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు చేయడం అవివేక నిర్ణయం అని ఆయన విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీసీ సమాజం ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. బీసీలకు అన్యాయం చేసే ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల్లో నిలవలేదని, భవిష్యత్తులో కూడా భూస్థాపితం కావడం ఖాయమని అన్నారు.

## విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలి



హైద్రాబాద్ ఏప్రిల్ 16 తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లో ఆర్టిసన్లు, అవుట్‌సోర్సింగ్ మరియు పీస్ రేట్ గా పనిచేస్తూ రెగ్యులరైజేషన్ లేకుండా, ఉద్యోగ భద్రత లేకుండా, తక్కువ వేతనాలతో పనిచేస్తు విద్యుత్ ప్రసార వ్యవస్థను నిలకడగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తున్న దినసరి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెసు పార్టీ తెలంగాణ ప్రభుత్వాన్ని కైవసం చేసుకొన్న తరుణంలో విద్యుత్ సేవలందిస్తున్న సుమారు 19,000 మంది కార్మికులను రెగ్యులరైజ్ చేయడం సముచితమైన నిర్ణయం అవుతుందని, ఇట్టి సమస్యపై సంబంధిత అధికారులు చర్చలు ప్రారంభించ కుండా, ఎస్మాను అమలు చేయడం మానవత్వానికే గొడ్డలి పెట్టని, దరిమిలా ప్రమాద బీమా నిలిపి వేయడం, ఉద్యోగాల నుంచి తొలగింపు హెచ్చరికలు జారీ చేస్తామని బెదిరించడం ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తి విరుద్ధం. అందుకు గాను తెలంగాణా ముఖ్యమంత్రి సంబంధిత విషయమై వెంటనే జోక్యం చేసుకొవాలని మణికొండ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పిర్యాదు పత్రం అంద జేయడం జరిగినది, అందులో

కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలి

కార్మికులతో తక్షణ చర్చలు ప్రారంభించాలి

బలవంతపు చర్యలను ఉపసంహరించాలి

సమస్యకు న్యాయమైన పరిష్కారం చూపాలి

కార్మికుల సమస్యలను సానుభూతితో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందనీ భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు హితవు పలికారు. సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, యాలల కిరణ్, భానుచందర్, సుమనళిని తది తరులు పాల్గొన్నారు

# తండ్రి చాటు నుంచి.. తండ్రిని దాటేసే స్థాయికి

## నారా లోకేష్...

## ఒక్కో మెట్టు ఎక్కుతూ.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాకా...



విజయవాడ, ఏప్రిల్ 16, చంద్రబాబు కుమారుడు నారా లోకేష్‌కి వారసత్వమే మొదటి సవాల్ అంటే ఆశ్చర్యం కలగొచ్చు. కానీ చంద్రబాబు కుమారుడు టీడీపీ భవిష్యత్ నేతగా ఎదగాలంటే లోకేష్ ప్రతీ అడుగులో విమర్శలు, పోలికల పరీక్షలు నెగ్గాల్సొచ్చింది. రాజకీయ ఆసక్తి ఉన్న యువకుడిగా ఆయన అర్హతలు వాటిముందు తూగలేక పోయాయి. కార్యకర్తల సంక్షేమం మొదటి భాద్యతగా పార్టీలో అడుగుపెట్టి ఒక్కో మెట్టు ఎక్కుతూ ఇప్పుడు పార్టీకి భవిష్యత్ నేతగా ఎదగటం ఆషామాషీ కాదు. 2013లో రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పుడు ఆయనపై 'వారసుడు' అనే ముద్ర బలంగా పడింది. ప్రతిపక్షాల నుంచి ఎదురైన వ్యక్తిగత విమర్శలు, సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఆయన్ని మానసికంగా దెబ్బతీయాలని చూశాయి. ముఖ్యంగా ఆయన ప్రసంగ శైలి, తెలుగు ఉచ్ఛారణ మొదలు ను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు చేసిన విమర్శలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. కానీ, ఒకరకంగా ఆ విమర్శలే ఆయనను రాటుదేల్చాయి. లోకేష్ తన లోపాలను సరిదిద్దుకుంటూ, మౌనంగా తన పని తాను చేసుకుంటూ పోయారు. చంద్రబాబు నాయుడు పాలనపై దృష్టి పెట్టిన సమయంలో, పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని సమన్వయం చేసే బాధ్యతను లోకేష్ భుజాన వేసుకున్నారు. 'కార్యకర్తల సంక్షేమ నిధి' ద్వారా వేలాది మంది కార్యకర్తలకు అండగా నిలిచారు. ఇది ఆయనకు పార్టీ కేడర్‌లో బలమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. నాయకత్వం అంటే కేవలం ఆదేశాలు ఇవ్వడం కాదు, క్లిష్ట సమయాల్లో కార్యకర్త వెనుక నిలబడటమేనని ఆయన నిరూపించారు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి ఓడిపోవడం లోకేష్ రాజకీయ జీవితంలో ఒక పెద్ద కుదుపు. కానీ, ఆ ఓటమి ఆయన్ని నిరుత్సాహపరచలేదు. ఆవిర్భావం నుంచీ పార్టీ ఒక్కసారి కూడా గెలుచుకోని స్థానాన్ని ఎంచుకోవడమే పెద్ద సవాలు. అన్నీ వడ్డించిన విస్తరిలో భుజించడం ఆయనకు తేలికే.. కానీ తన ప్రయత్నమే కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలవాలనే యత్నమే ఆయన పట్టుదలకు నిర్దర్శనం. అందుకే గెలిచిన ప్రత్యర్థి కంటే ఎక్కువగా నియోజకవర్గంలో గడిపారు. ఓడినా అక్కడే ఉండి ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడం ఆయన పట్టుదలకు నిదర్శనం. ఈ పట్టుదలే 2024లో అదే మంగళగిరి నుంచి రికార్డు మెజారిటీతో విజయం సాధించారు. నందమూరి, నారా వారసుడిగా లోకేష్ కు గుర్తింపు ఉన్నా.. యువ గళం పాదయాత్ర ఆయన్ను నాయకుడిగా మార్చింది. 4,000 కిలోమీటర్లకుపైగా సాగిన ఈ సుదీర్ఘ యాత్రలో అన్ని వర్గాల వారితో మమేకమయ్యారు, కార్యకర్తల మనోభావాలు తెలుసుకున్నారు. మండుటెండల్లో సైతం సాగిన ఈ యాత్రలో ఆయన తన మాట తీరును, బాడీ లాంగ్వేజ్‌ను పూర్తిగా మెరుగు పరచుకున్నారు. సమస్యలను అర్థం చేసుకోవడంలో లోకేష్ చూపిన చొరవ, ప్రత్యర్థుల విమర్శలకు ఆయన ఇచ్చిన కౌంటర్లు పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ పాదయాత్ర ద్వారా లోకేష్ తనను తాను ఒక మాస్ లీడర్‌గా ఆవిష్కరించుకున్నారు. చంద్రబాబు నాయుడు అనుభవం ఒక ఎత్తయితే, లోకేష్ ఆధునికత మరో ఎత్తు. లోకేష్ తనకంటూ ఒక ప్రత్యేకమైన టీమ్‌ను నిర్మించుకున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిమ్మకాయల విజయ్ లాంటి కొత్తతరం నాయకులను ప్రోత్సహిస్తూ పార్టీలో యువ రక్తాన్ని ఎక్కిస్తున్నారు. ఐటీ నిపుణులు, యువ మేధావులు, రాజకీయ విశ్లేషకులతో కూడిన ఈ బృందం పార్టీ ప్రచార శైలిని మార్చేసింది. డిజిటల్ మీడియాను ఉపయోగించుకోవడంలో, డేటా విశ్లేషణ ద్వారా నియోజకవర్గాల పరిస్థితులను అంచనా వేయడంలో టెక్నాలజీని అందిపుచ్చుకున్నారు లోకేష్. జెన్ – జెడ్ తరానికి తగినట్టు సోషల్ మీడియా వ్యూహాలు రచించే టీం ను ఏర్పాటు చేసుకున్నారు. ఎన్టీయార్, చంద్రబాబు తరం నాయకుల వారసులను చేరదీస్తూ భవిష్యత్ నాయకులతో పార్టీని సిద్ధం చేస్తున్నారు. గతంలో ఐటీ, పంచాయతీరాజ్ మంత్రిగా పనిచేసిన కాలంలోనే లోకేష్ తన పాలనలోనూ సమర్థత చాటుకున్నారు. గ్రామాల్లో ఎల్‌ఈడీ వీధి దీపాలు, సీసీ రోడ్ల నిర్మాణాలతో రికార్డు స్థాయి పనులుచేసారు. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఆయన దృష్టి సారించారు. రోజువారీ ప్రభుత్వ సేవల్లో సరళత తీసుకురావడం ద్వారా పనిచేసే ప్రభుత్వం అని నమ్మకం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. వాట్సాప్ సేవలు తీసుకురావడంలో జాతీయ స్థాయిలో ఏపీ ఆదర్శంగా నిలిచింది. దాంతోపాటు పెట్టుబడులు భారీగా ఆకర్శించాలనే తపన చూపుతున్నారు. మర్రిచెట్టు నీడలో మరో చెట్టు ఎదగడం కష్టం. లోకేష్ తాత ఎన్టీఆర్ లాంటి ఆకర్షణ, చంద్రబాబు క్రమశిక్షణ,చాతుర్యం ముందు దిగదుడుపే. కానీ వారిని అందుకోవాలన్న ఆత్రంకన్నా తనదైన శైలిని ఏర్పరచుకోవాలనే పట్టుదల లోకేష్ లో కనిపిస్తుంది. చంద్రబాబు నాయుడు తర్వాత టీడీపీ భవిష్యత్తు ఏమిటన్న ప్రశ్నకు లోకేష్ తన పనితీరే సమాధానం అంటున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టడం కేవలం పదవి దక్కించుకోవడం కాదు లక్షలాది కార్యకర్తల ఆకాంక్షలను మోసే బాధ్యత.

## టీడీపీలో మూడోతరం

విజయవాడ, ఏప్రిల్ 16,తెలుగుదేశం పార్టీ లో నారా లోకేష్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ గా పట్టాభిషేకం చేయడం కేవలం ఒక పదవి మార్పు మాత్రమే కాదు, అది పార్టీ చరిత్రలో మరో తరానికి పార్టీ బాధ్యతలు అప్పగించే ఘట్టంగా కనిపిస్తోంది. 44 ఏళ్ల పార్టీ చరిత్రలో తొలిసారిగా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని సృష్టించి లోకేష్‌కు అప్పగించడం ద్వారా, చంద్రబాబు నాయుడు తన వారసుడికి పార్టీ పగ్గాలను అధికారికంగా బదిలీ చేసే దిశగా బలమైన అడుగు వేశారు. 75 ఏళ్ల వయసులో ఉన్న చంద్రబాబు, పాలనపై దృష్టి సారిస్తూనే పార్టీ సంస్థాగత బాధ్యతలను లోకేష్‌కు అప్పగించడం ఒక వ్యూహాత్మక ప్రయత్నంఈ సంస్థాగత మార్పుల్లో లోకేష్ ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా యువతకు, అట్టడుగు స్థాయి నేతలకు పెద్దపీట వేస్తూ రూపొందించిన కొత్త కమిటీలు పార్టీలో నూతనోత్సాహాన్ని నింపుతున్నాయి. కేవలం వారసత్వ రాజకీయాలకే పరిమితం కాకుండా, యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల్లో సంపాదించుకున్న గుర్తింపు, ప్రస్తుతం ఐటీ మంత్రిగా చేస్తున్న అభివృద్ధి పనులు లోకేష్‌ను పార్టీలో తిరుగులేని నాయకుడిగా నిలబెట్టాయి. క్షేత్రస్థాయి కార్యకర్తలే నాయకులు అనే నినాదాన్ని నిజం చేస్తూ సామాన్య నేతలను కూడా పొలిట్‌బ్యూరోలోకి తీసుకోవడం లోకేష్ శైలికి నిదర్శనం.లోకేష్‌కు అత్యంత సన్నిహితులైన రాజేష్ కిలారు వంటి వారికి జాతీయ ప్రధాన కార్యదర్శులుగా కీలక బాధ్యతలు అప్పగించారు. లోకేష్ టీమ్ ఇప్పుడు పార్టీ యంత్రాంగాన్ని పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు కనిపిస్తోంది. పాత తరం అనుభవాన్ని గౌరవిస్తూనే, తనకంటూ ఒక బలమైన కోర్ టీమ్ ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి లోకేష్ సిద్ధమవుతున్నారు. ఇది పార్టీలో అంతర్గతంగా ఎటువంటి విబేధాలు రాకుండా సాఫీగా సాగుతున్న నాయకత్వ మార్పు. సామాజిక సమీకరణాల పరంగా కూడా ఈ మార్పులు అత్యంత వ్యూహాత్మకంగా ఉన్నాయి. 185 మందితో కూడిన రాష్ట్ర కమిటీలో 122 మంది వెనుకబడిన వర్గాలకు చెందిన వారికే ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా, టీడీపీ తన పాత సామాజిక పునాదులను మరింత పటిష్ఠం చేసుకుంటోంది. 40 శాతం బీసీలకు చోటు కల్పించడం ద్వారా బీసీల పార్టీ అనే ముద్రను తిరిగి చాటుకుంది. అలాగే మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా 50 మంది మహిళలకు కమిటీలో స్థానం కల్పించడం పార్టీ ఆధునిక దృక్పథాన్ని సూచిస్తోంది.ఈ మార్పులు 2029 ఎన్నికలే లక్ష్యంగా సాగుతున్నట్లు స్పష్టమవుతోంది. చంద్రబాబు మార్గదర్శకత్వంలో లోకేష్ ఇప్పుడు పార్టీకి ముఖ్య సేనాపతి గా మారారు. కేడర్ సంక్షేమం, డిజిటల్ నెట్‌వర్కింగ్, క్షేత్రస్థాయి బలోపేతంపై లోకేష్ చూపిస్తున్న ఆసక్తి టీడీపీని రాబోయే దశాబ్ద కాలం పాటు నడిపించేలా చేస్తోంది. ఈ పుత్రోదయం పార్టీకి కొత్త వెలుగునిస్తుందా లేదా అన్నది లోకేష్ భవిష్యత్తు వ్యూహాలపై ఆధారపడి ఉంటుంది.

### ఆటలో 20 కోట్లు ...

తిరుపతి, ఏప్రిల్ 16, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన వైఫల్యాలు, అవినీతిని బయటపెడుతోంది కూటమి ప్రభుత్వం. ఇప్పటివరకు మద్యం కుంభకోణం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఇప్పుడు మరో కుంభకోణం పై ఫుల్ క్లారిటీ వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భారీ అవినీతి జరిగిందని దర్యాప్తు లో తేలింది. రాష్ట్ర ప్రభుత్వానికి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కీలక నివేదిక ఇచ్చింది. అప్పట్లో క్రీడల శాఖ మంత్రిగా ఆర్కే రోజా ఉండేవారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ శాప్ చైర్మన్ గా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఉండేవారు. ఇప్పుడు వారిద్దరి చుట్టూ ఉచ్చు బిగిస్తున్నట్టు తెలుస్తోంది. తప్పకుండా అరెస్టు ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. విజిలెన్స్ దర్యాప్తు పూర్తయింది. నివేదిక ప్రభుత్వానికి అందడంతో సీరియస్గా నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఆడుదాం ఆంధ్ర పేరిట క్రీడా పోటీలు నిర్వహించారు. కానీ అప్పట్లో సుదీర్ఘకాలం కొనసాగాయి క్రీడా పోటీలు. క్రీడా పరికరాల కొనుగోలుతో పాటు నిర్వహణలోనూ అడుగడుగునా అవినీతి జరిగిందన్నది అప్పట్లోనే ఆరోపణలు వినిపించాయి. దీనిపై కూటమి అధికారంలోకి రాగానే విచారణ ప్రారంభం అయింది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. గత కొద్దిరోజులుగా ఉమ్మడి 13 జిల్లాల పరిధిలో దర్యాప్తు కొనసాగింది. అయితే చివరిగా రూ.20.37 కోట్లు దోచుకున్నారని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ నిగ్గు తేల్చింది. అయితే ఇందులో ఆర్కే రోజా తో పాటు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పాత్ర ఉన్నట్లు తేలింది. దీంతో వారి అరెస్టు తప్పదన్న ప్రచారం మొదలైంది.ఏదైనా కాంట్రాక్టు అప్పగించే ముందు అనుభవం, అర్హతలు పరిశీలిస్తారు. కానీ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణ కాంట్రాక్టును తగిన అనుభవం, అర్హతలు లేని తమ కుటుంబ సన్నిహితుడికి కట్టబెట్టారు మంత్రి ఆర్కే రోజా. అప్పటి శాప్ చైర్మన్ హోదాలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తన ప్రధాన అనుచరుడిని ముందు పెట్టి అక్రమాలకు పాల్పడ్డారని దర్యాప్తు సంస్థ నిర్ధారించింది. అప్పట్లో ఆడుదాం ఆంధ్రకు సోషల్ మీడియాలో ప్రచారం పేరిట కూడా వైసిపి ఇన్ఫ్లుయెన్సర్లకు భారీగా నగదు మొట్ట చెప్పినట్లు తేలింది. బ్రాండింగ్, వీడియో, ఫోటోగ్రఫీ ల పేరుతో భారీగా నిధులు దుర్వినియోగం చేశారని స్పష్టం చేసింది.. నాసిరకమైన క్రీడా పరికరాలతో కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని గుర్తించింది. మంత్రి రోజా, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, అతని ప్రధాన అనుచరుడైన శాప్ ఐటీ కన్సల్టెంట్ జీకే కిషోర్ బాబు పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ కేసును ఏసీబీ లేదా సిఐడి కి అప్పగించాలని విజిలెన్స్ అండ్ అన్ఫోర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.ఆడుదాం ఆంధ్రాలో రోజాతో పాటు సిద్ధార్థ రెడ్డి అవినీతి చేశారని స్పష్టంగా తెలిసిపోయింది. ముఖ్యమంత్రి కార్యాలయ ఆదేశాలతో ఐప్యాక్ సభ్యురాలికి ప్రచార ఖర్చుల నిమిత్తం భారీగా కేటాయించినట్లు గుర్తించింది దర్యాప్తు సంస్థ. ఏకంగా ముఖ్యమంత్రి కార్యాలయం ప్రమేయంతోనే కేటాయింపులు చేసినట్లు గుర్తించడం విశేషం. ఈ మొత్తం వ్యవహారంలో రోజాతో పాటు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి టార్గెట్ కానున్నారు అన్నమాట.

## మళ్లీ అమెరికాతో వాణిజ్య చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16, భారత్, అమెరికా వాణిజ్య సంబంధాలపై మరోసారి దృష్టి కేంద్రీకృతమైంది. ఈ నెల చివర్లో ఇరుదేశాలు ముఖాముఖి వాణిజ్య చర్చలను పునఃప్రారంభించనున్నట్లు వాణిజ్య వర్గాలు తెలిపాయి. ప్రధాన సంధానకర్త నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఏప్రిల్ 20 నుంచి అమెరికాలో పర్యటించనుంది. సుమారు మూడు నుంచి నాలుగు నెలల విరామం తర్వాత జరగనున్న తొలి ప్రత్యక్ష సమావేశం కావడం విశేషం. ఈ మధ్యకాలంలో ఇరుపక్షాలు వర్చువల్ విధానంలో చర్చలు కొనసాగించాయి.ఫిబ్రవరి 7న విడుదలైన ఉమ్మడి ప్రకటనకు కొనసాగింపుగా ఈ చర్చలు సాగనున్నాయి. ముఖ్యంగా ఒక చట్టపరమైన వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడంపై దృష్టి పెట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. అంతేకాక అమెరికా ప్రారంభించిన వివిధ వాణిజ్య దర్యాప్తులపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది. భవిష్యత్తులో వాణిజ్య సమస్యలను ఎలా పరిష్కరించాలి, వాటికి సంబంధించి కార్యాచరణ ఎలా ఉండాలి అనే అంశాలపై ఇరుదేశాలు చర్చించనున్నాయి. ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి కాలపరిమితులు, తదుపరి చర్యలను ఉమ్మడిగా నిర్ణయించుకోవడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.ఇదే సమయంలో అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై కూడా కీలక వ్యాఖ్యలు వెలువడ్డాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ వివాదం ముగిసిన తర్వాత చమురు ధరలు భారీగా పడిపోవచ్చని అంచనా వేశారు.. ప్రస్తుతం బ్యారెల్‌కు సుమారు 92 డాలర్ల వద్ద ఉన్న ధరలు యుద్ధం ముగిసిన తర్వాత గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. అమెరికాలో ప్రస్తుతం గ్యాలన్‌కు 4 డాలర్లకు పైగా ఉన్న ఇంధన ధరలు కూడా ఎన్నికల సమయానికి గణనీయంగా తగ్గవచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచ చమురు మార్కెట్లు, అలాగే వాణిజ్య చర్చలపై పెట్టుబడిదారులు దృష్టి సారిస్తున్నారు.

## స్టీల్, సిమెంట్, కంకర లేకుండా ఇళ్లు

విజయవాడ, ఏప్రిల్ 16, ఇల్లు నిర్మించాలంటే స్టీల్, సిమెంట్, కంకర, ఇసుక వంటివి అవసరం. కానీ ఇవేవీ లేకుండానే పాతకాలం నాటి పద్ధతులలో ఇల్లు నిర్మించారు ఆర్కిటెక్ట్ కరుణాకర్ రెడ్డి. మూడున్నర వ్యవధిలోనే పాత పద్ధతిలో మోడ్రన్ ఎకో ఫ్రెండ్లీ ఇల్లు నిర్మించారు. ఈ విధానంలో సహజ వనరుల వినియోగం 70 శాతం తగ్గుతుందని చెప్తున్నారు. ఇల్లు కట్టే స్థలంలోని మట్టిని ఉపయోగించి, ఇలాంటి పర్యావరణహిత ఇల్లు కట్టినట్లు తెలిపారు.ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు అనేది పెద్దల సామెత. ఇళ్లు కట్టాలన్నా, పెళ్లి చేయాలన్నా బోలెడు తతంగం ఉంటుందనేది దాని ఉద్దేశం. పెళ్లి సంగతి పక్కనబెడితే.. ఇల్లు కట్టాలంటే మాత్రం చాలా కావాల్సి ఉంటుంది. మనం కోరుకున్న రీతిలో, మనకు నచ్చిన విధంగా, పర్యావరణహితంగా ఇల్లు కట్టడమంటే చిన్నపాటి యజ్ఞం చేసినట్టే. ఇక ఇల్లు కట్టాలంటే ఇసుక, సిమెంట్, కంకర, స్టీల్ వంటి నిర్మాణ సామాగ్రి, వాటికి అయ్యే ఖర్చు తడిసి మోపెడు అవుతుంటుంది. అయితే ఇవేవీ లేకుండానే పాతకాలం నాటి పద్ధతులు ఉపయోగించి అధునాతనమైన , అందమైన పర్యావరణహిత ఇల్లు కట్టొచ్చని చెప్తున్నారు కరుణాకర్ రెడ్డి అనే ఆర్కిటెక్ట్. ఈ విధానంలో ఆయన ఇల్లు నిర్మించారు.స్కాట్లాండ్‌లో తన చదువు పూర్తి చేసిన కరుణాకర్ రెడ్డి.. పర్యావరణ అనుకూల ఇళ్లను నిర్మించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో.. కంకర, సిమెంట్, స్టీల్, ఇసుక వంటివి ఏవీ అవసరం లేకుండానే అందమైన పర్యావరణహిత ఇళ్లను నిర్మించవచ్చని నిరూపిస్తున్నారు. ఇల్లు కట్టే స్థలంలోని మట్టికి దంగు కలిపి.. ఈ ఎకో ఫ్రెండ్లీ ఇల్లు నిర్మించారు కరుణాకర్ రెడ్డి. మరోవైపు పాతకాలంలో భవనాలు ఎలా నిర్మించేవారో అలాంటి విధానాన్ని ప్రస్తుత తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఇలా సంప్రదాయ పద్ధతిలో ఎకో ఫ్రెండ్లీ ఇళ్లు నిర్మిస్తున్నట్లు కరుణాకర్ రెడ్డి చెప్తున్నారు.సాధారణంగా ఇళ్లు కట్టే విధానంలో ప్లాస్టింగ్ చేస్తుంటారని.. దీని వలన వేడి ఉత్పత్తి కావటమే కాకుండా, కార్బన్ డై యాక్సైడ్ విడుదల అవుతుందని ఈయన చెప్తున్నారు. అలాగే ఇసుక, ఇటుక, కంకర వంటివి కావాల్సి వస్తుందని.. దీంతో వనరులు తగ్గిపోతున్నాయన్నారు. ఇలాంటివి పెద్దగా అవసరం లేకుండానే మనకు ఉన్న స్థలంలోని మట్టిని ఉపయోగించి, మన చుట్టూ ఉన్న వాటితోనే ఇల్లు కట్టినట్లు చెప్తున్నారు. పాతకాలం నాటి విధానాన్ని రీడిజైన్ చేసి మూడున్నర నెలలో ఇల్లు కట్టినట్లు తెలిపారు.మరోవైపు ఈ విధానంలో ఇల్లు కట్టాలంటే ముందుగా ఇల్లు కట్టే స్థలంలోని మట్టిని, నేల స్వభావాన్ని పరీక్షిస్తారు. ఆ తర్వాత ఆ ఇంటిని రాయితో కట్టాలా లేక పూర్తిగా మట్టిగోడలు సరిపోతాయా అనేది నిర్ణయిస్తారు. ఇంటిని కట్టే స్థలంలోని నేల స్వభావాన్ని అనుసరించి, రాతితో కట్టాలా, పూర్తిగా మట్టిగోడలు నిర్మించాలా, ఎంత ఎత్తులో గోడలు కట్టాలనే విషయాలను డిజైన్ చేసుకుంటామని కరుణాకర్ రెడ్డి చెప్తున్నారు. ఇంటి రూఫ్ నిర్మాణం విషయానికి వస్తే పాతకాలంలో మాదిరిగా దూలాలను ఏర్పాటు చేసి.. దానిపై దంగుతో కలిసి స్లాబ్ వేస్తామంటున్నారు. ఈ విధానంలో ఇల్లు కట్టడం ద్వారా సహజ వనరుల వినియోగాన్ని 70 శాతం వరకూ తగ్గించవచ్చుంటున్నారు.ఈ విధానంలో సిమెంట్, ఇనుము బదులుగా సున్నం, మట్టి, కలప వంటి ప్రకృతి సిద్ధమైన పదార్థాలను ఉపయోగిస్తారు. దీంతో ఈ ఇల్లు వేసవిలో చల్లగా, శీతాకాలంలో వెచ్చగా ఉంటాయని.. మట్టి గోడలు సహజసిద్ధంగా వెంటిలేషన్ అందిస్తాయని అంటున్నారు.

## ఏడాదిలో 14 కోట్ల లడ్డూల విక్రయం

తిరుమల ఏప్రిల్ 16, తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల అమ్మకాలు రికార్డు స్థాయిలో పెరిగాయి. 2025–2026కు సంబంధించి 13,95,43,231 లడ్డూలను విక్రయించారు. 2025–2026 (ఏడాదిలో)లో అదనంగా 1.76 కోట్ల లడ్డూ ప్రసాదాలను విక్రయించారు. ఈ లడ్డూ విక్రయాల ద్వారా రూ.567 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది టీటీడీ ప్రస్తుతం రోజుకు 4 లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ వివరాలు ఇలా ఉన్నాయితిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు దర్శించుకుంటారు. స్వామివారి దర్శనం తర్వాత లడ్డూ ప్రసాదాలను తీసుకుంటారు. గత ఏడాది కాలంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల విక్రయాలు భారీగా పెరిగాయి. 2025–2026 వార్షిక ఏడాదిలో రికార్డు స్థాయిలో లడ్డూ ప్రసాదాలు విక్రయించారు. 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు మొత్తం 13,95,43,231 లడ్డూలను భక్తులకు విక్రయించారు. 2024–2025 విషయానికి వస్తే 12,18,53,535 లడ్డూలను అమ్మారు. 2024–2025తో పోలిస్తే.. 2025–2026 (ఏడాదిలో) అదనంగా 1.76 కోట్ల లడ్డూలను విక్రయించారు. ప్రస్తుతం టీటీడీ రోజుకు 4 లక్షల లడ్డూలను తయారు చేస్తోంది.. శ్రీవారిని దర్శించుకునే ప్రతి ఒక్క భక్తుడికి ఒక లడ్డూను ఉచితంగా ఇవ్వడంతో పాటు అదనంగా కావాలనుకునే వారికి రూ. 50కి ఒకటి చొప్పున లడ్డూ అందిస్తోంది. 2025–2026 వార్షిక ఏడాదిలో లడ్డూల విక్రయాల ద్వారా రూ. 567 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక వసంతోత్సవాలు ఏప్రిల్ 30 నుంచి మే 02వ తేదీ వరకు భక్తి, వైభవాలతో ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు ముందు ఏప్రిల్ 29న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ కార్యక్రమం జరగనుంది. భక్తులు ఒక్కొక్కరు రూ.150/– చెల్లించి వసంతోత్సవ సేవలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందవచ్చు. ఉత్సవాల్లో భాగంగా మే 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించబడుతుంది. రాత్రి 7.30 నుంచి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులకు దర్శనమిస్తూ కటాక్షిస్తారు.వసంతోత్సవాలను పురస్కరించుకుని ఏప్రిల్ 28వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం విశేషంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమం చేపడతారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి మొదలైనవన్నీ పవిత్రజలంతో శుద్ధి చేయబడతాయి. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో కలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం ఉదయం 9 గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు. ఈ ఉత్సవాల నిర్వహణ కారణంగా ఏప్రిల్ 28 మరియు ఏప్రిల్ 30 నుంచి మే 02వ తేదీ వరకు కళ్యాణోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షాన్ని పొందాలని టీటీడీ కోరుతోంది.

## గిరిజన నియోజకవర్గాలపై దృష్టి

కాకినాడ, ఏప్రిల్ 16, ప్రతి రాజకీయ పార్టీ వ్యూహకర్తలను నియమించుకుంటోంది. కానీ జనసేనకు ఇంతవరకు వ్యూహకర్తలు లేరు. అయితే తాజాగా పార్టీ ఆ ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. జనసేన తరఫున ఓ బృందం ఉత్తరాంధ్రలో సర్వే చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాల్లో ఈ బృందం పర్యటించి వివరాలు సేకరిస్తోంది. అయితే ఈ సర్వే బృందం ఐపాక్ అని ప్రచారం నడుస్తోంది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఐప్యాక్ సేవలందిస్తోంది. ప్రస్తుతం జనసేన తరుపున సేవలందిస్తున్న వారు పక్క రాష్ట్రాలకు చెందిన వారుగా తెలుస్తోంది. ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాల్లో జనసేన పరిస్థితి ఏంటి? అక్కడ ఏ పార్టీకి బలం ఉంది? జనసేన గ్రాఫ్ పెరిగిందా? అన్న వివరాలను ఆ సర్వే బృందం తెలుసుకుంటున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా విశాఖ జిల్లాలో జనసేన తరపున ఈ సర్వే జరుగుతున్నట్లు తెలుస్తోంది.ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూటు మార్చారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలతో పాటు గిరిజన ప్రాంతాలపై ఫోకస్ పెట్టారు. గిరిజన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే మొదట్లో అంతా అంచనా వేయలేకపోయారు కానీ.. పక్కా రాజకీయ వ్యూహంతోనే పవన్ కళ్యాణ్ ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టినట్లు అర్థమవుతుంది. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచేవారు గిరిజనులు. ఆ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు టర్న్ అయ్యారు. అయితే ఆ ఓటు బ్యాంకు తెలుగుదేశం ఎంత ప్రయత్నించినా వర్కౌట్ కాదు. అందుకే ఆ బాధ్యతలను పవన్ కళ్యాణ్ తీసుకున్నట్టు కనిపించారు. అందుకే తరచూ గిరిజన ప్రాంతాల్లో పర్యటించి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారు. కొండ శిఖర గ్రామాలకు సైతం రహదారులు నిర్మించారు.

# సదాశివపేట పట్టణ ప్రజల తాగునీటి సమస్యలపై జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష



మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు, మున్సిపల్ కమిషనర్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులతో వివరంగా సమీక్షించిన జగ్గారెడ్డి, నిర్మల

సదాశివపేట పట్టణంలోని ప్రతీ ఇంటికి రోజూ గంటన్నర పాటు మంచినీళ్లు సరఫరా చేసేలా ప్రణాళిక

సింగూరు డ్యామ్ నుండి నేరుగా ఇంటింటికి మంజీర నీళ్లు అందేలా ఇంటెక్ వేల్, ఫిల్టర్ బెడ్, ట్యాంకులు, కొత్త పైపులైన్ల నిర్మాణం

సదాశివపేటకు ప్రతిరోజూ గంటన్నర నీళ్లు ఇవ్వాలంటే రూ. 135 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనలు సిద్ధం చేసిన ఇంజనీరింగ్ అధికారులు

60 వేల జనాభాకు ప్రతిరోజూ 21 లక్షల గ్యాలెన్ల మంచినీళ్లు అవసరం కాగా.. కొత్తగా నిర్మించే వాటర్ స్కీమ్ లో 52 లక్షల గ్యాలెన్ల నీళ్లు అందుబాటులో ఉంటాయని చెప్పిన ఇంజనీర్లు

50 సంవత్సరాల వరకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుచూపుతో ఈ స్కీమ్ ఉండాలని సూచించిన జగ్గారెడ్డి

ఈనెల 17న వాటర్ ప్రాజెక్టు గురించి మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించాలన్న జగ్గారెడ్డి

రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల కౌన్సిలర్ల అభిప్రాయాలు, వారి వార్డుల్లో సమస్యలను నమోదు చేసుకోవాలని సూచన

ఈనెల 18వ తేదీన ఎంపీ, ఎమ్మెల్యేలను వ్యక్తిగతంగా కలిసి వారి అభిప్రాయాలు సైతం తీసుకోండి

చివరగా ఈనెల 19న సదాశివపేట ప్రజల అభిప్రాయాలను సేకరించి ఏవైనా మార్పులు,చేర్పులు ఉంటే పరిశీలించండి

అదేరోజు రాత్రి ఫైనల్ రిపోర్టు ను నాకు, నిర్మలకు అందిస్తే మరుసటి రోజు సీఎం రేవంత్ రెడ్డికి ఇస్తానని పేర్కొన్న జగ్గారెడ్డి

ప్రాజెక్టు విలువ రూ. 135 కోట్లు అంచనా వేసినప్పటికీ .. ప్రజాభిప్రాయం ఆధారంగా ఆ విలువ పెరిగినా ఇబ్బంది లేదని సూచించిన జగ్గారెడ్డి, నిర్మల

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు అత్యవసరమైనందున ముందుగా తాగునీటి సమస్య పరిష్కరించి.. ఆ తర్వాత పేదలకు ప్లాట్లు, వార్డుకు రూ.8 కోట్ల చొప్పున అభివృద్ధి నిధుల గురించి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుందాం..

వాటర్ స్కీమ్ కు ఆమోదం రాగానే టెండర్లు పిలిచి రెండేళ్లలో పనులన్నీ పూర్తి చేస్తాం

# సౌత్ సెంటిమెంట్...

బెంగళూరు, ఏప్రిల్ 16, (న్యూస్ పల్స్) నియోజకవర్గాల పునర్విభజన అంశం భారత రాజకీయాల్లో ..ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో పెను తుఫానును సృష్టిస్తోంది. జనాభా ప్రాతిపదికన పార్లమెంటు సీట్ల సంఖ్యను పెంచితే, జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ సున్నితమైన అంశాన్ని ఎలా డీల్ చేయబోతోంది? దక్షిణాదిలో తన పట్టును పెంచుకోవాలని చూస్తున్న కమల దళం, ఈ దక్షిణాది సెంటిమెంట్ 'ను ఎలా శాంతింపజేయగలదు? దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ బలహీనంగా ఉందన్నది కాదనలేని వాస్తవం. కర్ణాటక మినహా మిగిలిన రాష్ట్రాల్లో ఆ పార్టీ తన ఉనికిని చాటుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది. ఇలాంటి తరుణంలో, డీలిమిటేషన్ ప్రక్రియ వల్ల దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే ప్రచారం బలంగా సాగితే, అది ప్రాంతీయ సెంటిమెంట్‌గా మారి బీజేపీకి రాజకీయంగా గండంలా మారుతుంది. తమిళనాడులో స్టాలిన్, తెలంగాణలో రేవంత్ రెడ్డి, కేటీఆర్ వంటి నేతలు ఇప్పటికే దీనిని ఒక అస్తిత్వ పోరాటం గా చిత్రీకరిస్తున్నారు. ఈ సెగను చల్లార్చకపోతే, భవిష్యత్తులో దక్షిణాదిలో విస్తరించాలనే బీజేపీ కల కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.ప్రస్తుతానికి పార్లమెంటులో సీట్ల సంఖ్యను 816 లేదా 850కి పెంచుతూ బిల్లు తెస్తున్నారు తప్ప ఆ సీట్లను రాష్ట్రాలకు ఏ ప్రాతిపదికన కేటాయిస్తారనే దానిపై స్పష్టమైన ఫార్ములా వెలువడలేదు. జనాభా ప్రాతిపదికన.. పార్లమెంట్ చట్టం ప్రకారం అని చెబుతున్నారు. దీనికోసం కేంద్రం ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నప్పటికీ, విపక్షాల ఆరోపణలకు సరైన సమాధానం చెప్పకపోవడం వల్ల ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయి. కేవలం జనాభాను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటే ఉత్తరాది రాష్ట్రాల పెత్తనం పెరుగుతుందనే వాదనకు కేంద్రం గట్టి కౌంటర్ ఇవ్వాల్సి ఉంది.బీజేపీ ఈ అంశాన్ని పార్లమెంటు చర్చ ద్వారా ఒక కొలిక్కి తీసుకువచ్చే అవకాశం ఉంది. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నామనే ముద్ర పడకుండా ఉండేందుకు, కేవలం జనాభానే కాకుండా రాష్ట్రాల సామర్థ్యం, ఆర్థిక తోడ్పాటు వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని కేంద్రం ప్రకటించే ఛాన్స్ ఉంది. పార్లమెంటు వేదికగా ప్రధాని మోదీ , అమిత్ షా వంటి అగ్రనేతలు దక్షిణాదికి భరోసా ఇస్తే తప్ప ఈ ఆందోళనలు సద్దుమణగవు.భారతదేశం వంటి భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశంలో ఉత్తరాది – దక్షిణాది మధ్య చీలిక రావడం ఏ అధికార పార్టీకి మంచిదికాదు. ముఖ్యంగా ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్ అని నినదించే బీజేపీకి ఇది భారీ దెబ్బ. దక్షిణాది సెంటిమెంట్ పెరిగితే, అది జాతీయవాదానికి గండి కొడుతుందని ఆ పార్టీ అంతర్గత వర్గాలు భావిస్తున్నాయి. అందుకే, సీట్ల పెంపు ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాల గౌరవం తగ్గకుండా, ఒక శాస్త్రీయమైన, ఆమోదయోగ్యమైన ఫార్ములాను తీసుకురావడానికి కేంద్రం కసరత్తు చేస్తోంది. డీలిమిటేషన్ ప్రక్రియ అనేది కేవలం అంకెలకు సంబంధించిన విషయం కాదు, ఇది భారత సమాఖ్య స్ఫూర్తికి ఒక పరీక్ష. నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఉత్తరాదికి సీట్లు పెరిగినా, దక్షిణాదికి ఉన్న రాజకీయ ప్రాధాన్యతను కాపాడేలా అదనపు రక్షణ కవచాలు కల్పించడంపై కేంద్రం దృష్టి సారించాలి. త్వరలో జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో ప్రభుత్వం ఇచ్చే స్పష్టతనే దేశ రాజకీయ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. దక్షిణాదికి భరోసా ఇవ్వడంలో కేంద్రం విఫలమైతే, అది దేశవ్యాప్త రాజకీయ సంక్షోభానికి దారితీసే అవకాశం ఉంది.

# దక్షిణాది రాష్ట్రాల అభ్యంతరాలేటీ...

న్యూఢిల్లీ, బెంగళూరు, ఏప్రిల్ 16, (న్యూస్ పల్స్) రాజ్యాంగ 131వ సవరణ బిల్లు, 2026: దీని ప్రకారం లోక్‌సభ సభ్యుల సంఖ్య ప్రస్తుతమున్న 543 నుండి 850కి పెరుగుతుంది. ఇందులో రాష్ట్రాల నుండి 815 మంది, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 35 మంది సభ్యులు ఉంటారు.

డీలిమిటేషన్ బిల్లు, 2026: జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల సరిహద్దులను మార్చడానికి, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు రిజర్వేషన్లను ఖరారు చేయడానికి ఒక శక్తివంతమైన 'డీలిమిటేషన్ కమిషన్'ను ఇది ఏర్పాటు చేస్తుంది.

కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు, 2026: పెరిగిన సీట్లు, మహిళా రిజర్వేషన్లను కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు చేసేలా ఈ బిల్లు మార్పులు సూచిస్తుంది.

ఈ ప్రతిపాదనలపై తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. జనాభాను నియంత్రించి, అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తమకు, ఈ జనాభా ఆధారిత సీట్ల పెంపు అన్యాయం చేస్తుందని అవి భావిస్తున్నాయి. ప్రధానంగా తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ దీనిని రాష్ట్ర ప్రయోజనాలపై దాడి అని అభివర్ణించగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇది దేశ సమాఖ్య వ్యవస్థ సమతుల్యతను దెబ్బతీస్తుందని దేశ ప్రధానికి లేఖ రాశారు. జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరగడం వల్ల, భవిష్యత్తులో దేశ రాజకీయ నిర్ణయాధికారంలో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కబడుతుందనేది ప్రధాన ఆందోళన. మాజీ కేంద్ర మంత్రి చిదంబరం గణాంకాలతో వివరిస్తూ, ప్రస్తుత నియోజకవర్గాల మార్పు వల్ల దక్షిణాది రాష్ట్రాల వాటా 24.3% నుండి 20.7%కి పడిపోతుందని హెచ్చరించారు. ఇది ఒక దురుద్దేశపూరిత కుట్ర అని ఆయన విమర్శించారు.

నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ప్రధాన రాష్ట్రాల్లో సీట్ల మార్పులు ఈ విధంగా ఉండే అవకాశం ఉంది:

తమిళనాడు

ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలను కలిగి ఉంది. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన కేవలం 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరిగి ఉంటే, దానికి 49 స్థానాలు లభించి ఉండేవి. కానీ, అన్ని రాష్ట్రాల వాటాలను దామాషా పద్ధతిలో 50% మేర పెంచాలన్న భారత ప్రభుత్వ సూత్రం ప్రకారం, ఇప్పుడు దానికి 59 స్థానాలు లభిస్తాయి.

కేరళ

ప్రస్తుతం 20 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన కేవలం 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరిగి ఉంటే, దానికి 23 స్థానాలు లభించి ఉండేవి. కానీ, అన్ని రాష్ట్రాల వాటాలను దామాషా పద్ధతిలో 50% మేర పెంచాలన్న భారత ప్రభుత్వ సూత్రం ప్రకారం, ఇప్పుడు దానికి 30 స్థానాలు లభిస్తాయి.

ఆంధ్రప్రదేశ్

ప్రస్తుతం రాష్ట్రంలో 25 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన కేవలం 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరిగి ఉంటే, దానికి 33 స్థానాలు లభించి ఉండేవి. కానీ, అన్ని రాష్ట్రాల వాటాలను దామాషా పద్ధతిలో 50% మేర పెంచాలన్న భారత ప్రభుత్వ సూత్రం ప్రకారం, ఇప్పుడు దానికి 37 స్థానాలు లభిస్తాయి.

తెలంగాణ

ప్రస్తుతం 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన కేవలం 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరిగి ఉంటే, దానికి 24 స్థానాలు లభించి ఉండేవి. కానీ, అన్ని రాష్ట్రాల వాటాలను దామాషా పద్ధతిలో 50% మేర పెంచాలన్న భారత ప్రభుత్వ సూత్రం ప్రకారం, ఇప్పుడు దానికి 25 స్థానాలు లభిస్తాయి.

ఒడిశా

ప్రస్తుతం 21 స్థానాలను కలిగి ఉంది. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన కేవలం 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరిగి ఉంటే, దానికి 28 స్థానాలు లభించి ఉండేవి. కానీ, అన్ని రాష్ట్రాల వాటాలను దామాషా పద్ధతిలో 50% మేర పెంచాలన్న భారత ప్రభుత్వ సూత్రం ప్రకారం, ఇప్పుడు దానికి 31 స్థానాలు లభిస్తాయి.

కర్ణాటక

ప్రస్తుతం 28 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన కేవలం 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరిగి ఉంటే, దానికి 41 స్థానాలు లభించి ఉండేవి. కానీ, అన్ని రాష్ట్రాల వాటాలను దామాషా పద్ధతిలో 50% మేర పెంచాలన్న భారత ప్రభుత్వ సూత్రం ప్రకారం, ఇప్పుడు దానికి 42 స్థానాలు లభిస్తాయి. అయితే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం 80 స్థానాల ఉండగా, గణనీయంగా 140పైగా లోక్‌సభ స్థానాలు పెరిగే అవకాశం కనిపిస్తోంది.

ప్రతిపక్షాల వాదన ప్రకారం, కేవలం జనాభా ఆధారంగా చూస్తే తమిళనాడు సీట్లు తగ్గవచ్చు. కానీ ప్రభుత్వం ప్రతిపాదించిన 'దామాషా పద్ధతి'లో అవి పెరిగినట్లు కనిపిస్తున్నా.. ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాది ప్రాబల్యం తగ్గుతుందనేది వారి అసలు పాయింట్. ప్రతిపక్షాల ఆరోపణలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తోసిపుచ్చారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా ఉన్న వ్యవస్థ ఇప్పుడు కాలం చెల్లిందని ప్రభుత్వం వాదిస్తోంది. ప్రతి ప్రాంతానికి, ప్రతి వర్గానికి మేలు జరిగేలా ఈ బిల్లులను రూపొందించామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. జనాభా అదుపులో ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు కూడా సీట్లు పెరుగుతాయని, కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు కావాలంటే డీలిమిటేషన్ ప్రక్రియ తప్పనిసరి అని, 15 ఏళ్ల పాటు ఈ రిజర్వేషన్లు కొనసాగుతాయని ప్రభుత్వం గుర్తు చేస్తోంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రజల సమస్యలను సభలో వినిపించడానికి సభ్యుల సంఖ్య పెరగడం ప్రజాస్వామ్యానికి అవసరమని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.సోనియా గాంధీ వంటి అగ్రనేతలు సైతం రాజకీయ ప్రాతినిధ్యంలో వచ్చే ఈ పెనుమార్పులు రాజ్యాంగ సూత్రాలను దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నారు. కేవలం జనాభా ప్రాతిపదికన కాకుండా, అభివృద్ధిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. గురువారం నుండి జరగబోయే ఈ మూడు రోజుల సమావేశాలు కేవలం బిల్లుల ఆమోదానికే పరిమితం కాకుండా, ఉత్తర–దక్షిణ భారత రాష్ట్రాల మధ్య నెలకొన్న రాజకీయ, ఆర్థిక అసమానతలపై చర్చకు వేదిక కానున్నాయి. ప్రభుత్వం ఈ ఆందోళనలను ఎలా శాంతింపజేస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# డీ లిమిటేషన్ బిల్లుతో పీఓకేలో ఎన్నికలు....

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16, (న్యూస్ పల్స్) దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. దీని కోసం మూడు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసింది. మహిళా బిల్లుతో పాటు డీలిమిటేషన్ బిల్లు కూడా ఆమోదించుకొని చరిత్ర సృష్టించాలని కేంద్రం చూస్తుంది. పనిలో పనిగా జమ్ము కశ్మీర్ విషయంలో కూడా అత్యంత కీలకమైన, వ్యూహాత్మక నిర్ణయం తీసుకోనుంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమనే దశాబ్దాల నాటి వాదనను చట్టబద్ధంగా మరింత బలపరిచే దిశగా చర్యలు తీసుకుంటోంది. డీలిమిటేషన్ బిల్లులో అత్యంత ప్రధానమైన అంశం పాక్ ఆక్రమిత కశ్మీర్ నియోజకవర్గాలకు సంబంధించి కీలక ప్రస్తావన ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న జమ్మూకశ్మీర్ భూభాగాలు ఎప్పుడైతే విముక్తి పొందుతాయో అప్పుడే ఆ ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజన చేసే అధికారాన్ని ఈ బిల్లు భారత ఎన్నికల కమిషన్‌కు కట్టబెడుతోంది. అయితే ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి. ఈ బిల్లు పాక్ ఆక్రమిత కశ్మీర్ తక్షణమే ఎన్నికలు నిర్వహించే అధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వదు. ఇది ఒక భవిష్యత్ కార్యాచరణ. ఆ భూభాగం తిరిగి భారత్ ఆధీనంలోకి వచ్చిన మరుక్షణమే ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రారంభించడానికి అవసరమైన చట్టపరమైన వెసులుబాటును ముందుగానే కల్పిస్తోంది.

అసెంబ్లీ స్థానాలు 90 నుంచి 114కు పెంపు

ఈ బిల్లుతోపాటు కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు 2026ను కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ సవరణల ప్రకారం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ నిర్మాణంలో భారీ మార్పులు రానున్నాయి. ప్రస్తుతం జమ్మూకశ్మీర్‌లో 90 స్థానాలు ఉండగా, పునర్విభజన తర్వాత ఈ సంఖ్య 114 కు పెరుగుతుంది. ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్ కోసం 24 స్థానాలను ఖాళీగా ఉంచుతున్నారు. ఈ స్థానాల వల్ల ప్రస్తుతం భారత్ పరిపాలనలో ఉన్న ప్రాంతాల ఓటింగ్ శక్తికి ఎటువంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జమ్ముకశ్మీర్ నుంచి లోక్ స్థానాల సంఖ్యను ప్రస్తుతం 5 నుంచి 7కు పెంచే అవకాశం ఉంది. నామినేటెడ్ ఎమ్మెల్యేల సంఖ్యను ఐదు నుంచి 7కు పెంచరు. వీరిలో ముగ్గురు మహిళలు, ముగ్గురు కశ్మీరీ వలసదారులు, ఒకరు పాక్ ఆక్రమిత కశ్మీర్ శరణార్థి అయ్యి ఉంటారు. లెఫ్టినెంట్ గవర్నర్‌కి ఈ నామినేషన్లు చేసే అధికారం ఉంటుంది. ముఖ్యంగా మహిళా సభ్యుల సంఖ్యను రెండు నుంచి మూడుకి పెంచే ప్రక్రియ నియోజకవర్గాల సర్దుబాటు తర్వాతే అమలులోకి వస్తుంది. ఈ బిల్లు రాజకీయ, వ్యూహాత్మక ఎత్తుగడ వెనుక చాలా పెద్ద కథనే ఉంది. హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గతంలో అనేక సార్లు పాక్ ఆక్రమిత కశ్మీర్ విషయంలో స్పష్టమైన ప్రకటన చేశారు.

ఆ ప్రాంత ప్రజలే పాకిస్తాన్ పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని ఎటువంటి బలప్రయోగం లేకుండానే ఆ ప్రాంతాన్ని భారత్ తిరిగి పొందుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా అంతర్జాతీయ వేదికలపై ఆ ప్రాంతం భారత్‌లో అంతర్భాగమని పలుమార్లు నొక్కి చెప్పారు. ఏదో ఒక రోజు భారత్ పూర్తి అధికారాన్ని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకే ఇప్పుడు వచ్చిన డీలిమిటేషన్ బిల్లు 2026 ఆ ఆశయాలకు ఒక చట్టపరమైన రూపంగా కనిపిస్తోంది.

# త్వరలో సంస్థాగత పోస్టులు

హైదరాబాద్, ఏప్రిల్ 16, తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో గత కొద్దిరోజులుగా నెలకొన్న అంతర్గత పరిణామాలు, పాలనాపరమైన నిర్ణయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో అత్యంత కీలకమైన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ భేటీలో పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయం, నామినేటెడ్ పదవుల భర్తీపై ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ భేటీలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న అంశం నామినేటెడ్ పదవుల భర్తీ . గత కొంతకాలంగా పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులు, ద్వితీయ శ్రేణి కార్యకర్తలు పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. మరో రెండు రోజుల్లోనే పెండింగ్‌లో ఉన్న కీలకమైన నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం దెబ్బతినకుండా జాబితాను సిద్ధం చేయాలని సీఎం పార్టీ నేతలకు సూచించారు. ఇది కార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని అధిష్టానం భావిస్తోంది.పార్టీలో అక్కడక్కడా వినిపిస్తున్న అసంతృప్తి స్వరాలపై కూడా మీనాక్షి నటరాజన్ ఈ సందర్భంగా ఆరా తీశారు. కొందరు సీనియర్ నేతలు ప్రభుత్వ నిర్ణయాలపై బహిరంగంగా చేస్తున్న వ్యాఖ్యలు, సమన్వయ లోపంపై చర్చించారు. అందరినీ కలుపుకుని వెళ్లాలని, జిల్లాల వారీగా పార్టీ నేతలతో నిరంతరం టచ్‌లో ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడికి సీఎం సూచించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో పార్టీ కేడర్ క్రియాశీలకంగా వ్యవహరించాలని ఈ సమావేశం నిర్ణయించింది.దీనితో పాటు, రాబోయే గ్రేటర్ ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసే దిశగా వ్యూహరచన చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు తీరును, లబ్ధిదారుల అభిప్రాయాలను పార్టీ యంత్రాంగం సేకరించాలని చర్చించారు. పార్టీ ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కేడర్ నుంచి అందుతున్న ఫీడ్‌బ్యాక్‌ను సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వానికి, పార్టీకి మధ్య గ్యాప్ లేకుండా చూసేందుకు క్రమం తప్పకుండా ఇటువంటి సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించాలని ఈ భేటీలో తీర్మానించారు.రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ ముక్కోణపు భేటీ తెలంగాణ కాంగ్రెస్‌లో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. నామినేటెడ్ పదవుల భర్తీతో పాటు, పార్టీలోని అంతర్గత విభేదాలకు చెక్ పెట్టి.. రాబోయే ఎన్నికలకు క్యాడర్‌ను సమరోత్సాహంతో సిద్ధం చేయడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే లిస్ట్ సిద్ధమైందని, ఏ క్షణమైనా అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని గాంధీ భవన్ వర్గాలు ధృవీకరిస్తున్నాయి.

## పెద్ద ఎత్తున అక్రమంగా నిర్వహించిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్న కాంగ్రెస్ నేతలు

ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ కర్మాంగట్లో అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు పట్టుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించి రేషన్ బియ్యం ఉన్న గోదాన్ని సీజ్ చేయించారు .టీపీసీసీ అధికార ప్రతినిధి స్థానిక కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి సూచన మేరకు శ్రీనివాస కాలనీ నందు అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలం తనిఖీలు చేసి పట్టుకోవడం జరిగిందని ఆ పార్టీ నేత ప్రవీణ్ తెలియజేశారు. అనంతరం సంబంధిత సివిల్ సప్లై శాఖ అధికారులకు,పోలీస్ అధికారులకు తెలియజేసారు. సంఘటనా స్థలానికి అధికారులు చేరుకొని సీజ్ చేయడం జరిగింది.

ప్రజా ప్రభుత్వం అయిన రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరూ సన్నబియ్యం పొందాలనే లక్ష్యంతో వేలాది కొత్త రేషన్ కార్డులు జారీ చేసి సరఫరా జరుగుతున్న సమయంలో, కొంతమంది రేషన్ డీలర్లు డబ్బు కోసం ఆశపడి ఈ విధంగా అక్రమంగా బియ్యం అమ్మడం చాలా బాధాకరం అని ఆయన తెలిపారు.

పేద ప్రజల హక్కులను దోచుకుంటున్న ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, మళ్లీ ఈ విధమైన ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

# నాగాయలంక లో రోడ్డు ప్రమాదం

## ట్రాక్టర్ బోల్తాపడి పదిమందికి గాయాలు



అవనిగడ్డ నాగాయలంక సాయిబాబా గుడి వద్ద కూలీల ట్రాక్టర్ బోల్తాపడి పదిమందికి గాయాలు అయ్యాయి. ప్రమాద బాధితులను స్థానికులు అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ముగ్గురు పరిస్థితి విషమం గా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం మచిలీపట్నం రిఫర్ చేసారు. ప్రమాద బాధితులందరూ నాగాయలంక మండలం గణపేశ్వరం గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.

# త్రిపుల్ ధమాకా.. ఒకేసారి మూడు నెలల కోటా

నల్గొండ, ఏప్రిల్ 16, తెలంగాణలోని రేషన్ కార్డుదారులకు ఊరటనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ నెలకు సంబంధించి రేషన్ పంపిణీ గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించింది. సాధారణంగా నెల మధ్యలోనే ముగిసే పంపిణీ గడువును, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా నెలాఖరు వరకు పెంచుతూ పౌరసరఫరాల శాఖ ఉత్తర్వులు జారీ చేసిందవేసవిలో ఎండల తీవ్రత పెరగడం, రాబోయే నెలల్లో వడగాల్పుల ముప్పు ఉండటంతో లబ్ధిదారులు ప్రతి నెలా షాపుల వద్ద క్యూ కట్టకుండా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది. ఇందులో భాగంగా ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన కోటాను మొత్తం 18 కేజీల సన్నబియ్యం - నెలకు 6 కేజీల చొప్పున ఈ నెలలోనే ఒకేసారి పంపిణీ చేస్తోంది. దీనివల్ల లబ్ధిదారులు మే, జూన్ నెలల్లో ఎండలో ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. మూడు నెలల సరుకులు ఒకేసారి ఇస్తుండటంతో, ఇప్పుడు తీసుకోకపోతే మళ్ళీ దొరకవేమోనన్న ఆందోళనతో లబ్ధిదారులు భారీగా రేషన్ షాపులకు తరలివస్తున్నారు. దీనివల్ల సర్వర్లపై ఒత్తిడి పెరిగి ఈ-పోస్ (వ-ఖనీూ) యంత్రాలు మొరాయిస్తున్నాయి. ఈ రద్దీని గమనించిన ప్రభుత్వం, లబ్ధిదారులు కంగారు పడాల్సిన పనిలేదని, ఈ నెల 30 వరకు ఎప్పుడైనా సరుకులు తీసుకోవచ్చని స్పష్టం చేసిందిఈ భారీ పంపిణీ వెనుక మరో వ్యూహాత్మక కారణం కూడా ఉంది. కొత్త సీజన్ ధాన్యం సేకరణ ప్రారంభమవుతున్న తరుణంలో, గోదాముల్లో ఉన్న పాత నిల్వలను ఖాళీ చేసి కొత్త ధాన్యానికి చోటు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సరుకుల నిర్వహణను సులభతరం చేయడానికి ఈ అడ్వాన్స్ పంపిణీ ప్రక్రియను చేపట్టింది.మూడు నెలల కోటాకోసం మూడుసార్లు వేలిముద్ర వేయాల్సిన అవసరం లేదు. ఒక్కసారి ధృవీకరణతోనే మూడు నెలల సరుకులు పొందవచ్చు. గడువు నెలాఖరు వరకు ఉన్నందున, ఉదయం వేళల్లో కాకుండా రద్దీ తక్కువగా ఉండే సమయాల్లో వెళ్లి సరుకులు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వం ఈసారి కూడా నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తోంది,కాబట్టి నిల్వ చేసుకున్నా పాడవుతాయన్న భయం అక్కర్లేదు. ప్రభుత్వం తీసుకున్న ఈ గడువు పొడిగింపు నిర్ణయం వల్ల రాష్ట్రంలోని సుమారు 1.05 కోట్ల రేషన్ కార్డుదారులకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పేదలకు మరియు వృద్ధులకు పెద్ద ఉపశమనం లభించనుంది.

# కాంగ్రెస్ తో కలిసి రేవంత్ పనిచేస్తారా

హైదరాబాద్, ఏప్రిల్ 16, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య మార్పులకు దారితీస్తోంది. జనాభా ప్రాతిపదికన సీట్ల సంఖ్యను పెంచితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుందనే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరిదీ ఒకే విధానంగా కనిపిస్తోంది.

మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడంపై కేటీఆర్ విరుచుకుపడుతుండగా, అటు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దక్షిణాది హక్కుల కోసం గళం ఎత్తుతోంది.జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన తెలంగాణ వంటి రాష్ట్రాలను సీట్ల పెంపు విషయంలో శిక్షించడం అన్యాయమని కేటీఆర్ అంటున్నారు. ప్రస్తుత పార్లమెంటులో దక్షిణాదికి ఉన్న 24 శాతం వాటా ఏ మాత్రం తగ్గకూడదని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఇదే అంశంపై రేవంత్ రెడ్డి కూడా గతంలో ప్రధాని మోదీకి లేఖ రాస్తూ.. దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేలా విభజన ఉండకూడదని స్పష్టం చేశారు. విధానపరంగా ఇద్దరు నేతలు ఒకే తాటిపై ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని రాజకీయ సమీకరణాల దృష్ట్యా వీరు కలిసి పోరాడే అవకాశం మాత్రం శూన్యంగా కనిపిస్తోంది.బిజెపి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శఇస్తున్నారు. ప్రత్యేక పార్లమెంటు సమావేశాల ఎజెండాపై నమ్మకం లేదని మండిపడ్డారు. 50 శాతం సీట్ల పెంపుపై ఎక్కడా అధికారిక ప్రకటన లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆయన ఆరోపించారు.

రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం తెలంగాణకు న్యాయం చేస్తారన్న నమ్మకం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర హక్కుల కోసం తాము ఇతర పక్షాలతో కలిసి పోరాడుతామని చెబుతూనే, రేవంత్ రెడ్డిని బీజేపీ ప్రతినిధి గా ముద్ర వేయడం ద్వారా కాంగ్రెస్‌తో కలిసి నడిచే ప్రసక్తే లేదని పరోక్షంగా స్పష్టం చేశారు.మరోవైపు, కాంగ్రెస్ అధిష్టానం కూడా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాల ఆవేదనను పరిగణనలోకి తీసుకుంటోంది. అయితే, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రధాన ప్రత్యర్థి కావడంతో, వారితో చేతులు కలిపితే తమ రాజకీయ ఉనికి దెబ్బతింటుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. అందుకే, ఇద్దరి లక్ష్యం దక్షిణాది ప్రయోజనాలు అయినప్పటికీ, ఆ క్రెడిట్ ఎవరికి దక్కాలనే విషయంలో నువ్వా-నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నారు. ఇది కేవలం సిద్ధాంతాల పోరాటం కంటే పవర్ పాలిటిక్స్ గానే ఎక్కువగా కనిపిస్తోంది.డీలిమిటేషన్ అంశం తెలంగాణలో విచిత్రమైన పరిస్థితిని సృష్టించింది. ఒకే సమస్యపై అధికార, ప్రతిపక్షాలు ఒకే మాట మీద ఉన్నా.. గల్లీలో ఉన్న వైరం వల్ల ఢిల్లీలో గళం కలపలేకపోతున్నాయి. ఒకవేళ కేంద్రం జనాభా ప్రాతిపదికన సీట్లను పెంచితే, ఈ ఇద్దరు నేతలు విడివిడిగానే నిరసన గళాలు వినిపిస్తారా లేక రాష్ట్ర ప్రయోజనాల కోసం అనివార్యంగా ఒకే వేదికపైకి వస్తారా అన్నది వేచి చూడాలి. గతంలో తమిళనాడులో స్టాలిన్ నిర్వహించిన సమావేశానికి ఇద్దరు నేతలు హాజరయ్యారు. ప్రస్తుతానికి మాత్రం ఈ కామన్ పాలసీ కేవలం ప్రకటనలకే పరిమితం కానుంది.

# మంత్రాలయం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఎనిమిది మంది మృతి



కర్నూలు మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి వస్తుండగా ట్యాంకర్ ను బోలేరో గూడ్స్ వాహనం ఢీకొంది. ప్రమాద సమయంలో బోలేరో గూడ్స్ వాహనంలో 21 మంది ఉన్నారు. అందులో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. పలువురికి గాయాలు అయ్యాయి. మంత్రాలయం పోలీసులు సంఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులు కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్ జిల్లా తరికి తాలూకా ఉడయి గ్రామ వాసులుగా గుర్తించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. అందరిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మృతులు కుమార్ (50). దీపీక వీణా (42), సునీల్ (40), యాశోద (60), పుట్టమ్మ (55), లక్ష్మీ, మీనాక్షి, బెల్లి (5)

# మొక్కజొన్న రైతుల రాస్తారోకో

నిర్మల్ మొక్కజొన్న రైతులు రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేసారు. మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలని లక్ష్మణ్ చందా మండలం కనకాపూర్ గ్రామం వద్ద ఎన్ హెచ్ ఔఊ 61 రహదారిపై రాస్తారోకో చేసారు. ఈనేపధ్యంలో వాహనాలరహదారిపై నిలిచిపోయాయి.

# మురుగు నీటికి ఫుల్ డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 16, వ్యర్థ జలాల పునర్వినియోగం కోసం హైదరాబాద్ జలమండలి వినూత్న కార్యక్రమానికి రెడీ అయింది. గేటెడ్ కమ్యూనిటీల నుంచి శుద్ధి చేసిన మురుగునీటిని ఒక్కో ట్యాంకర్‌కు రూ.50-రూ.100 చెల్లించి సేకరించనుంది. ఇందుకోసం ప్రత్యేకంగా 'ఎరుపు రంగు' ట్యాంకర్లను కేటాయించింది. సేకరించిన నీటిని నిర్మాణాలు, పరిశ్రమలు, పార్కుల నిర్వహణకు వాడడం ద్వారా తాగునీటిపై ఒత్తిడిని తగ్గించాలని జలమండలి అధికారులు భావిస్తున్నారు.

సాధారణంగా ప్రజలు జలమండలి నుంచి నీటిని కొనుగోలు చేయడం మనకు తెలుసు. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో వేసవి తాపం మె?దలవుగా.. భూగర్భ జలాలు అడుగంటిపోవటంతో నీటికి డిమాండ్ పెరిగింది. భారీగా ట్యాంకర్లు బుక్ చేస్తున్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారింది. గేటెడ్ కమ్యూనిటీలలోని ప్రైవేట్ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని జలమండలి తిరిగి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఒక్కో ట్యాంకర్ నీటికి రూ.50 నుంచి రూ.100 వరకు చెల్లించేందుకు బోర్డు రెడీ అయింది.హైదరాబాద్‌లోని వివిధ గేటెడ్ కమ్యూనిటీలలో రోజుకు దాదాపు 200 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేస్తున్నారు. ఇందులో తక్కువ నీటిని మాత్రమే గార్డెనింగ్, ఫ్లషింగ్ కోసం వాడుతుండగా.. మెజారిటీ నీరు నాలాల ద్వారా కుంటలు, చెరువుల్లోకి వృథాగా కలిసిపోతోంది. ఈ వృథాను అరికట్టి ఆ నీటిని పునర్వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా జలమండలి కీలక నిర్ణయం తీసుకుంది. శుద్ధి చేసిన ఈ గ్రే వాటర్ సేకరణ కోసం జలమండలి ప్రత్యేకంగా రెడ్ కలర్ ట్యాంకర్లను ప్రవేశపెట్టనుంది. తాగే నీటి సరఫరా కోసం ప్రస్తుతం బ్లూ రంగు ట్యాంకర్లు వాడుతున్నారు. శుద్ధి చేసిన మురుగునీటి కోసం ఎరుపు రంగు ట్యాంకర్లను కేటాయించారు. గేటెడ్ కమ్యూనిటీలు తమ వద్ద ఉన్న నీటిని విక్రయించడానికి జలమండలిని సంప్రదిస్తే.. ఖాళీ ట్యాంకర్ నేరుగా వారి వద్దకు పంపి నీటిని సేకరించనున్నారు.సేకరించిన నీటి నాణ్యతను పరీక్షించిన తర్వాత.. దానిని తాగేందుకు కాకుండా ఇతర అవసరాలైన భవన నిర్మాణాలు, లాండ్‌స్కేపింగ్, గోల్ఫ్ కోర్స్ నిర్వహణ, పారిశ్రామిక అవసరాల కోసం వినియోగిస్తారు. ప్రస్తుతం నగరంలో శుద్ధి చేసిన నీటిలో 2 శాతం కంటే తక్కువే వాడుతున్నట్లు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కొత్త వాటర్ బ్యాంక్ ద్వారా దీనిని 2000 ఎంఎల్డీలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టును పైలట్ ప్రాతిపదికన మూడు ట్యాంకర్లతో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. డిమాండ్‌ను బట్టి వీటి సంఖ్యను పెంచనున్నట్లు వెల్లడించారు. ఢిల్లీకి చెందిన ఒక సంస్థ ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్లు వివరించారుప్రస్తుతం హైదరాబాద్ నగరంలో నీటి డిమాండ్ పెరిగిందన్నారు. గతేడాది మార్చిలో 2.1 లక్షల ట్యాంకర్ల వినియోగం ఉంటే.. ఈ ఏడాది ఆ సంఖ్య 2.24 లక్షలకు చేరుకుందన్నారు.

ప్రతి రోజూ సరాసరి 7500 ట్యాంకర్లు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. డొమస్టిక్ ట్యాంకర్ రూ.500, కమర్షియల్ అయితే రూ.850 చొప్పున వసూలు చేస్తున్నట్లు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు.

# మెట్రోతో మినీ ఎలక్ట్రిక్ బస్సుల లింక్

హైదరాబాద్, ఏప్రిల్ 16, హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలోనే ప్రయాణ కష్టాలు తప్పనున్నాయి. ప్రస్తుతం మెట్రోరైలు దిగి ప్రయాణికులు తిరిగి తమ చివరి గమ్యం చేరేందుకు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయా మెట్రో స్టేషన్ల నుంచి మినీ ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తుండగా.. త్వరలోనే మినీ ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కనున్నాయి. ఇక ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చాలా వరకు ఎలక్ట్రిక్ బస్సులే నడుస్తుండగా.. వాటిని ఛార్జ్ చేసేందుకు ఇంటర్మిటెంట్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆర్టీసీ రెడీ అయింది.హైదరాబాద్ మెట్రో ప్రతి నిత్యం దాదాపు 5 లక్షల మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చుతోంది. నగరం ఓ మూల నుంచి మరో మూలకు చేరుకోవాలంటే చాలా మంది మెట్రో ట్రైన్లను ఆశ్రయిస్తుంటారు. అయితే ఈ మెట్రో సేవలు నగర వ్యాప్తంగా లేకపోవటంతో చాలా మంది మెట్రో దిగిన తర్వాత తమ తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు బస్సులు, ఆటోలను ఆశ్రయిస్తుంటారు. అయితే చాలా వరకు మెట్రో స్టేషన్ల సమీపంలో బస్టాండ్లు అందుబాటులో ఉండటం లేదు. చాలా దూరం నడిచి వెళ్లాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ మెట్రో ప్రయాణికులకు తీపి కబురు చెప్పింది. మెట్రోరైలు దిగి ప్రయాణికులు తిరిగి తమ చివరి గమ్యం చేరేందుకు ఫీడర్ సర్వీసులుగా మినీ ఎలక్ట్రిక్ బస్సులను ఉపయోగించాలని ఆర్టీసీ నిర్ణయించింది. మెట్రో స్టేషన్ సమీపం నుంచి ఈ మినీ ఎలక్ట్రిక్ బస్సులను సమీప కాలనీలకు నడపనున్నారు. ఈ మేరకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. త్వరలోనే ఈ ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కనున్నాయి.ఇక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులనే నడిపేందుకు ఆర్టీసీ చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు ఇంటర్మిటెంట్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై ఆర్టీసీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ప్రధాన టెర్మినల్ పాయింట్లు అయిన పటాన్‌చెరు, ఆరాంఘర్, ఎల్బీనగర్, ఉప్పల్, వనస్థలిపురం, గచ్చిబౌలి, కేపీహెచ్‌బీ కాలనీ, చిలకలగూడ, బాలానగర్, మెహిదీపట్నం, గండిమైసమ్మ, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో ఈ ఛార్జింగ్‌స్టేషన్లు అవసరమని తాజాగా ఆర్టీసీ అదికారులు గుర్తించారు. ఇందుకు 1500 నుంచి 2500 చదరపు మీటర్ల చొప్పున భూమి కావాలని ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపింది. సూచించిన ఆయా ప్రాంతాల్లోని భూములను గుర్తించి జాబితా ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆర్టీసీ యాజమాన్యం కోరింది.ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్న సమయంలో లేదా టెర్మినల్ వద్ద ఇంటర్మిటెంట్ ఛార్జింగ్ స్టేషన్లు 10 నుంచి 20 నిమిషాలు పాక్షికంగా బ్యాటరీని ఛార్జ్ చేస్తాయి. దీనినే అపర్చునిటీ ఛార్జింగ్ అని అంటారు. బస్సు రూట్ చివరి పాయింట్ లేదా మధ్యలోని ప్రధాన స్టాప్‌ల వద్ద వీటిని అందుబాటులోకి తీసుకొస్తారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే 300 నుంచి 600 కిలోవాట్ హై పవర్ ఛార్జర్లు ఎలక్ట్రిక్ బస్సులను త్వరగా ఛార్జ్ చేయనున్నాయి. వీటితో పాటు అన్ని బస్సులు ఒకేసారి రాత్రి డిపోలో ఛార్జ్ చేస్తే విద్యుత్ గ్రిడ్‌పై భారం పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ కేంద్రాలతో ఆ ఇబ్బంది తొలగిపోనుంది. ఆర్టీసీ బస్సు డిపోకు తిరిగొచ్చిన తర్వాత పూర్తిగా ఛార్జ్ చేయాల్సిన అవసరం తగ్గుతుంది. టెర్మినల్‌లో 10 నుంచి 15 నిమిషాల లేఓవర్‌లోనే టాప్‌అప్ చేసుకొని మళ్లీ ఆయా రూట్‌లోకి వెళ్లొచ్చు. దీని వల్ల బస్సులను ఎక్కువ ట్రిప్పులు తిప్పటానికి అవకాశం ఉండటంతో పాటు సుదూర మార్గాల్లో ప్రయాణ సేవలు అందించొచ్చు.

# ఓఆర్ఆర్ సమీపంలో హైస్పీడ్ రైలు

హైదరాబాద్, ఏప్రిల్ 16, హైదరాబాద్ ఓఆర్ఆర్ సమీపంలో హైస్పీడ్ రైలు రానుంది. దీనికి సంబంధించిన హైస్పీడ్ రైల్ కారిడార్ టెర్మినల్‌ను శంషాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. నాలుగు రవాణా వ్యవస్థలతో జంక్షన్? అభివృద్ధి చేయనున్నారు.

మెట్రో దిగిన వెంటనే రైలు ఎక్కేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు కోసం బహుదూర్ గూ?డలో 650 ఎకరాల భూమిని కేటాయించారు. మరోవైపు.. శంషాబాద్ వరకు విస్తరించనున్న మెట్రోను కూడా ఈ హైస్పీడ్ రైలు హబ్‌కు అనుసంధానం చేసేందుకు అధికారులు ఆలోచిస్తున్నారు.దేశంలో రవాణా వ్యవస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక ప్రాజెక్టులు చేపడుతున్న సంగతి తెలిసిందే. కొత్త ఎయిర్‌పోర్టులు, కొత్త రైల్వే ప్రాజెక్టులు, నేషనల్ హైవే ప్రాజెక్టులను నిర్మిస్తోంది. అందులో భాగంగానే దేశంలోని కీలక నగరాలను రైల్వే మార్గంతో కలిపేలా.. అత్యంత వేగంగా ఒక నగరం నుంచి మరో నగరానికి చేరుకునేలా.. ప్రతిష్ఠాత్మక హైస్పీడ్ రైలు ప్రాజెక్టును చేపడుతోంది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఈ హైస్పీడ్ రైలు ప్రాజెక్టులో కీలకమైన జంక్షన్ నిర్మించనున్నారు.ఇందులో భాగంగానే శంషాబాద్ మండలంలోని బహుదూర్ గూడ, రషీద్ గూడ, చిన్న గొల్కొండ ప్రాంతం ఈ హైస్పీడ్ రైలు జంక్షన్‌కు అనువుగా ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ 3 గ్రామాల పరిధిలో సుమారుగా 500 ఎకరాల భూమి అందుబాటులో ఉండనున్నట్లు సమాచారం.

హైదరాబాద్-బెంగళూరు.. హైదరాబాద్-పుణె, హైదరాబాద్-చెన్నై కారిడార్లలో ఈ హైస్పీడ్ రైలు పరుగులు పెడుతూ.. హైదరాబాద్, బెంగళూరు, పుణె, చెన్నై నాలుగు నగరాలను కలుపనుంది.ఇక ఈ 3 కారిడార్లను హైదరాబాద్ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు శంషాబాద్ మండలం బహదూర్‌గూడలోని సర్వే నంబర్లు 28, 62లలో 650 ఎకరాల భూమిని ఇప్పటికే అధికారులు గుర్తించారు. ఈ మూడు కారిడార్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 2026?27 వార్షిక బడ్జెట్లో రూ.43,848 కోట్లతో ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రతిపాదనలు చేసింది. ఇప్పటికే హై స్పీడ్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.మరోవైపు.. హైదరాబాద్ మెట్రో రైలును శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు పొడిగించే ప్రతిపాదనలను తెలంగాణ ప్రభుత్వం రెడీ చేసింది. ఈ మెట్రో రైలును కూడా కొత్తగా నిర్మించే హైస్పీడ్ రైల్ కారిడార్ జంక్షన్‌కు అనుసంధానం చేయడానికి ఉన్న సాధ్యాసాధ్యాలను రాష్ట్ర సర్కార్ పరిశీలిస్తుంది.

హైదరాబాద్ మెట్రో రెండో దశలో భాగంగా నాగోల్ నుంచి ఎల్బీనగర్, చంద్రాయణగుట్ట మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 36.8 కిలోమీటర్ల మేర విస్తరించనున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీ వరకు సుమారుగా 40 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది.

రోడ్డు, రైలు, మెట్రో రైలు, ఎయిర్‌పోర్టుతో కలిపి మొత్తం 4 మార్గాలను కొత్తగా నిర్మించనున్న హైస్పీడ్ రైల్ కారిడార్ జంక్షన్‌తో కలిపేందుకు అధికారులు ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# వాటర్ ట్యాంకులకు ఫుల్ డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 16, ఎండాకాలం వచ్చిందంటే చాలూ హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడుతుంది. ఈ క్రమంలో వాటర్ ట్యాంకర్‌లకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. మార్చి 2025లో సుమారు 2.1 లక్షల ట్యాంకర్లు బుక్ చేయగా, ఈ ఏడాది ఆ సంఖ్య 2.24 లక్షలకు చేరింది. ప్రస్తుతం రోజుకు సగటున 7,500 బుకింగ్స్ నమోదవుతుండటం పరిస్థితి తీవ్రతనుతెలియజేస్తోంది.పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, వాటర్ బోర్డు ట్యాంకర్ల సరఫరాను వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టింది.బుకింగ్ చేసిన 12 గంటల్లోనే ట్యాంకర్ పంపించేలా ప్రణాళికలు అమలు చేస్తున్నారు. అయితే నగరంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం డిమాండ్ ఎక్కువగా ఉంది. ముఖ్యంగా మణికొండ, బంజారాహిల్స్, హఫీజ్‌పేట్, నేటాజీ పార్క్ ఫిల్లింగ్ స్టేషన్ల పరిధిలో నీటి కొరత తీవ్రంగా ఉండడంతో ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది.

# మంత్రి టీజీ భరత్ సంతాపం



కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చిలకలడోణ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రి టీజీ భరత్ గుప్తా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మంత్రాలయం దర్శనానికి వస్తూ 8 మంది ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరం. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేపారు. ..మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

# భూమి కోసం కన్న కొడుకుల హత్యకు యత్నం



జనగామ జిల్లాలో దారుణం జరిగింది. భూమి కోసం రెండో భార్యతో కలిసి కన్న కొడుకులను హత్య చేసేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం పొట్టిగుబ్బడి తండాలో, తరిగొప్పుల మండలం ఆంక్షాపూర్ గ్రామానికి చెందిన అనిత, ఇద్దరు కుమారుల(6,9)తో కలిసి బానోతు శ్రీనివాస్ నివాసముంటున్నాడు. ఏడాది క్రితం శ్రీనివాస్ దుబ్బతండాకు చెందిన మూడావత్ మమతను రెండవ పెళ్లి చేసుకోగా, మొదటి భార్య పోలీస్ కేసు పెట్టి పెద్దమనుషులతో పంచాయతీ ఏర్పాటు చేసింది. ఇద్దరు పిల్లల పేరిట 20 గుంటల వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని పెద్దమనుషులు తీర్మానించారు. దీంతో పిల్లలకు భూమి ఇవ్వగా ఆ భూమి సాగు చేసుకుని మొదటి భార్య, పిల్లలు నివసిస్తున్నారు. కొద్దిరోజులకు తన భూమి తనకు ఇవ్వాలని శ్రీనివాస్ వేధించడంతో అనిత పోలీసులను ఆశ్రయించింది. ఎలాగైనా భూమి దక్కించుకోవాలని పాఠశాలకు వెళ్తున్న ఇద్దరు కుమారులకు విషపు బిస్కెట్లు ఇవ్వాలని ఓ వ్యక్తికి శ్రీనివాస్ సుపారి ఇచ్చాడు. సుపారి తీసుకున్న వ్యక్తి భయపడి ఈ విషయం మొదటి భార్యకు తెలపగా, శ్రీనివాస్, మమతలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది అనిత. పోలీసులు కేసు నమోదు చేసి శ్రీనివాస్, అతని రెండవ భార్యను అరెస్టు చేసి రిమాండుకు పంపారు.

## టోల్ప్లాజా ఉద్యోగిని కిడ్నాప్ చేసిన టీడీపీ ఎమ్మెల్యే

ఆత్మకూరు టోల్ ప్లాజా ఉద్యోగి మహేష్ను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి బలవంతంగా కారు లో ఎక్కించుకుని తీసుకుపోయారు. కర్నూలు నుంచి ఆత్మకూరు వైపు వెళ్తున్న క్రమంలో టోల్గేట్ వద్ద ఘటన జరిగింది. ముందున్న వాహనం యజమాని టోల్చార్జీని ఫోన్పే ద్వారా చెల్లిస్తుండటంతో ఎమ్మెల్యే వాహనం వెనుక ఆగింది. దీంతో ఎమ్మెల్యే టోల్ప్లాజా సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసారు. నేనెవరినో తెలియదా.. నీ కథ చూస్తాను అంటూ మండిపడ్డారు. వాడిని కారులో ఎక్కించండిరా..' అంటూ అనుచరులను ఎమ్మెల్యే పురమాయించారు. టోల్ప్లాజా ఉద్యోగి మహేష్ను కారులో ఎక్కించుకుని ఎత్తుకెళ్లిపోయారు. మహేష్ ను ఎమ్మెల్యే స్వగ్రామమైన వెలుగోడు మండలం వేల్పనూరుకు తరలించారు. విషయం తెలిసిన వెంటనే మహేష్ తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, టోల్ప్లాజా ఉద్యోగులు వేల్పనూరు వెళ్లారు. వారంతా ఆందోళన చేయడంతో మహేష్ ను ఎమ్మెల్యే అనుచరులు వదిలిపెట్టారు.

## శ్రీహరికి వైద్య పరీక్షలు

కుప్పం వైసీపీ సైబర్ సెల్ ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరిని పోలీసులు కుప్పం పోలీస్ స్టేషన్ నుంచి వైద్య పరీక్షలకు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య పరీక్షలు నిర్వహించి తిరిగి కుప్పం పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చారు. తరువాత కుప్పం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముందు హాజరు పరచారు. బుధవారం నాడు తాడేపల్లి 8 గంటలకు పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# భర్తను సుపారీగ్యాంగ్ తో హత్య చేయించిన భార్య



హన్మకొండ ప్రియుడి మోజులో పడి భార్య సుపారీ గ్యాంగ్తో భర్తను హత్య చేయించింది. హన్మకొండ జిల్లా తాడ్వాయిలో 15 ఏళ్ల క్రితం పెళ్లి చేసుకున్న సుమన్, లావణ్య.. వీరికి ఇద్దరు కుమార్తెలు వున్నారు. లావణ్యకు మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడగా.. ఈ విషయం భర్తకు తెలియడంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో ప్రియుడితో కలిసి ఉండటానికి భర్త అడ్డుగా ఉన్నాడని, సుపారీ గ్యాంగ్తో కలిసి లావణ్య పథకం వేసింది. అందులో భాగంగా సుమన్ను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బీరు సీసాలతో విచక్షణారహితంగా పొడిచి చంపి, తర్వాత ఎవరూ గుర్తుపట్టకుండా పెట్రోల్ పోసి తగలబెట్టింది సుపారీ గ్యాంగ్. అయితే, పోలీసులు లావణ్య తీరుపై అనుమానం వచ్చి తమదైన శైలిలో విచారణ జరిపారు. దీంతో అసలు నిజం బయటపడింది. ప్రియుడితో కలిసి ఉండడానికి భర్తను తానే హత్య చేయించినట్లు లావణ్య ఒప్పుకుంది. లావణ్యను, ప్రియుడిని అదుపులోకి తీసుకున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన కలెక్టర్ డా.సిరి

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చిలకలడోణ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్య చికిత్స పొందుతున్న బాధితులను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పరా మర్శిం చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.



## వీధి కుక్కల దాడిలో బాలుడు మృతి
## 15 రోజులు ప్రాణాలతో పోరాడి మరణించిన బాలుడు



రాజన్న సిరిసిల్ల వీధి కుక్కల దాడిలో గాయాపడి చికిత్స పొందుతున్న బాలుడు మృతి చెందాడు. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మహేష్ ? సంగీత అనే దంపతుల కుమారుడు ఆదిత్య ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు ఒక్కసారిగా అతనిపై దాడి చేసాయి. బాలుడి కాలుపై దారుణంగా దాడి చేయగా, వీధి కుక్కల నుండి తప్పించుకోబోయి ఆదిత్య కిందపడిపోయాడు. తలకు బలమైన గాయమై 15 రోజులుగా హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రూ.10 లక్షలు ఖర్చు చేసినా తమ కొడుకుని కాపాడుకోలేకపోయామని బాలుడి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు.

## చందానగర్ లో బీజేపీ నారి శక్తి వందన్

చందానగర్ హైదరాబాద్ చందానగర్ లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నారి శక్తి వందన్ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రావు పాల్గొన్నారు. చందానగర్ లో అంబేద్కర్ విగ్రహానికి రామచంద్ర రావు పూలమాలలువేసినివాళులర్పించారు. అనంతరం చందానగర్అంబేద్కర్విగ్రహంనుంచి బీహెచ్ ఈఎల్చౌరస్తావరకుపాదయాత్ర నిర్వహించారు.

## కాంగ్రెస్ నేత జావేద్ కు మంత్రి పొంగులేటి నివాళులు

ఖమ్మం సూర్యాపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మహ్మద్ జావేద్ పార్థివ దేహానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాళు లర్పించారు. ఖమ్మం పట్టణం రెడ్ హిల్స్ లోని మహ్మద్ జావేద్ స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# తిరుపతిలో టీడీపీ శ్రేణుల సంబరాలు

తిరుపతి నారా లోకేష్ కి టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా స్థానం కల్పించడంపై తిరుపతిలో టీడీపీ నేతలుసంబరాలు చేసుకున్నారు. తిమ్మినాయుడుపాళ్యెం సర్కిల్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ టీడీపీ పదవుల్లో యువతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు.లోకేష్ నాయకత్వంలో జాతీయ స్థాయిలో పార్టీ మరింత బలపడుతుంది. ఎన్టీఆర్ అడుగు జాడల్లో నడుస్తూ,తండ్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో లోకేష్ ముందుకు సాగుతారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుంది. తాజాగా ఎన్నికైన కమిటీలో అందరికి స్థానం కల్పించడమే ఉదాహరణ అని అన్నారు.టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహా యాదవ్ మాట్లాడుతూ నూతన కమిటీలో వెనుక బడిన వర్గాలకే అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. టీడీపీ ఆవిర్భావం నుంచి టిడిపిలోనే పార్టీలో కొనసాగుతున్నాను. ఎన్టీఆర్, చంద్రబాబుతో ఉన్న సన్నిహిత్యనీ, కష్టపడేతత్వం ఉండడం వల్లే నాకు పదవి లభించింది. పదవులు ముఖ్యం కాదు, పార్టీ పటిష్టత కోసం పనిచేస్తా.నని అన్నారు.

## ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ లో రోగి మృతి..బంధువుల అందోళన



ఎల్బీనగర్: కామినేని హాస్పిటల్ లో డాక్టర్లు నిర్లక్ష్యం వల్ల నరేష్ అనే వ్యక్తి మృతి చెందాడని బంధువుల అందోళనకు దిగారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంకు చెందిన నరేష్ (38) అనే వ్యక్తి నారాయణ కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తాడు. గుండెలో చిన్న నొప్పి ఉందని నడుచుకుంటూ హాస్పిటల్ కి వచ్చాడు. 8 లక్షలు ఖర్చు అవుతుందని హాస్పిటల్ యజమాన్యం చెప్పారు. 5 లక్షలు రూపాయలు ఇన్సూరెన్స్ డబ్బులు తీసుకొని ఆపరేషన్ స్టార్ట్ చేశారు. తరువాత నరేష్ మృతి చెందాడు. జూనియర్ డాక్టర్లతో ఆపరేషన్ చేశారని బంధువుల ఆరోపణ. మాకు న్యాయం చేయాలంటూ కామినేని హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు.

## కొనసాగుతున్న విద్యుత్ అర్టిసన్ల సమ్మె

రంగారెడ్డి రాజేంద్రనగర్ సర్కిల్ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అర్టిసన్ ల ఉద్యోగులు తమకు సమాన పనికి సమాన వేతనం కావాలంటూ ఆందోళన బాట పట్టారు. తెలంగాణ రాష్ట్రం విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగులు ఆరు ప్రధాన డిమాండ్లతో ఆందోళన బాట పట్టారు. గత 9 రోజులుగా విధులను బహిష్కరించి సమ్మెకు దిగారు. ఆరు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం యాజమాన్యం తక్షణమే అమలు చేయాలంటూ 10 యూనియన్లు జాయింట్ యాక్షన్ కమిటీగా తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవిఎజెఏసి) గా ఏర్పడి ఆందోళన బాటపట్టారు. ఈరోజు కార్మికుల నిర్వహిస్తున్న ధర్నాకు రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ పటోళ్ల కార్తిక్ రెడ్డి, ఎమ్మెల్సీ రహమత్ బేగ్ మద్దతు పలికారుఆర్టిజన్ ఉద్యోగులలో విద్యార్హతలను బట్టి ఉద్యోగుల కన్వర్షన్ చేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఏపీఎస్ఇబి సర్వీస్ రూల్స్ అంటే ప్రస్తుతం ఉన్న ఓ అండ్ ఎం సర్వీస్ రూల్స్ ను అమలు చేయాలి. ఆన్ మాండ్ వర్కర్లను ఆర్టిజన్ లను విలీనం చేయాలి 2016 డిసెంబర్ కన్నా ముందు నుండి విద్యుత్ సంస్థలో పనిచేస్తూ నేటికి అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఆర్టిసన్ ఉద్యోగులుగా గుర్తించాలి. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలి. 2026 పి ఆర్ సి వేతన సవరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసారు.

## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..
### నష్టపరిహారం ప్రకటించిన ప్రధాని

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: కర్నూలు జిల్లాలోని మంత్రాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలతోపాటు క్షతగాత్రులకు ఆయన నష్ట పరిహారాన్ని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేలు చొప్పున నష్టపరిహారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఈ నష్ట పరిహారాన్ని అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రధాని మోదీ స్పందించారు. మంత్రాలయంలో కొలువుదీరిన శ్రీరాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు కర్ణాటక వాసులు బొలెరో వాహనంలో వెళ్తున్నారు. ఈ వాహనం ఎదురుగా వస్తున్న ట్యాంకర్ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. 13 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మరణించగా.. మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలికలు ఉన్నారు. వీరంతా కర్ణాటకలోని చిక్మంగళూరు వాసులని

## కాలడేరా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలి

హైదరాబాద్ కలడేరా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌక ర్యాలు కల్గకుండా పాఠశాలోని మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్ చేశారు అన్నారు. పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో కలడేరా లోని ఉర్దూ మీడియం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి అక్కడ వసతులపై ఆరా తీశారు. పురాతన భవనంలో పాఠశాల నిర్వహణతో విద్యార్థులు.ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రెండు గదులలో ఏడు తరగతు నిర్వహిస్తుండంతో విద్యార్థులు అవస్థలు పడుతు న్నారని తెలిపారు. ఇబ్బందులు కల్గకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. స్కూల్ సమీపంలోని రెండు బ్లాకులు కేటాయించి ఇంగ్లీష్ మీడియం తరగతులు ప్రవేశ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలోపౌర స్పందన వేదిక నేతలు మనిక్ రెడ్డి.సమద్.రహముతుల్లా.అబ్దుల్లా.లక్ష్మన్ రావు తదితరులు పాల్గొన్నారు

## బోయిన్ పల్లి లో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

సికింద్రాబాద్.. ప్రజలకు శాంతిభద్రతల పట్ల భరోసా కల్పించడమే లక్ష్యంగా నిర్బంధ తనిఖీలు నిర్వహించినట్లు మల్కాజిగిరి జోన్ డిసిపి శ్రీధర్ తెలిపారు. బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అలీ కాంప్లెక్స్ తో పాటు పరిసర ప్రాంతాలలో 300 మంది పోలీసు సిబ్బందితో నిర్బంధ తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ తనిఖీలలో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలతో పాటు ఓ డైరీ ఫామ్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 10 లీటర్ల ఆక్సిటోసిన్ రసాయనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఓ ఇంట్లో హుక్కా తయారీ యంత్రంతో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బోయిన్ పల్లి ప్రాంతంలో గంజాయి సరఫరా పై కూడా ప్రత్యేకంగా నిఘా ఉంచినట్లు గంజాయి సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని పోలీసులకు అన్నివేళలా ప్రజలు సహకరించాల్సిన బాధ్యత ఉంటుందని అన్నారు.

# లైసెన్సు లేకుండా బండి నడపవద్దు....

## రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు అవగాహన....
## హెల్మెట్ తప్పనిసరి....
## అంజిరెడ్డి ట్రాఫిక్ ఎస్ఐ కోదాడ.




గురువారం నాడు కోదాడ పట్టణంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో కోదాడ పట్టణం ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి పాల్గొని మాట్లాడినారు. తెలంగాణ రాష్ట్రం" ప్రజా పాలన ప్రణాళికా ప్రగతి "కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత పాటించవలసిన నియమ నిబంధనలను తెలియజేసినారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే, వారి తల్లిదండ్రులకు జైలు శిక్ష పడుతుందని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దు, వాహనంపై నడిపే వారితో పాటు కూర్చున్న వారు కూడా హెల్మెట్ ని ధరించాలని , అతివేగంగా వాహనాలు నడపొద్దు ప్రాణాలను కోల్పోవద్దు అని విద్యార్థులకు తెలియజేప్పినారు. సెల్ ఫోనులో వాట్సప్ ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్ లలో పరిచయం లేని వారి రీల్స్ చూడవద్దు, లింకులు తెరవొద్దు, విద్యా విషయ పరిజ్ఞానం కోసమే సెల్ ఫోన్ ఉపయోగించాలని, సైబర్ క్రైమ్ దూరంగా ఉండాలని, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, తల్లిదండ్రులకు సంతోషాన్ని కీర్తి ప్రతిష్టలు తేవాలని, ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టపడాలని తెలిపినారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ట్రాఫిక్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఒక్క రోజులో వచ్చింది కాదు
# టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నాయుడు



కడప ఒక కార్యకర్త కష్టపడితే అత్యున్నత స్థాయిలో కూర్చోవచ్చు అని తెలుగుదేశం పార్టీలో నేడు రుజువు అయింది. అలా జరిగిందంటే దాని వెనకాల ఎన్నో పోరాటాలు జరిగాయి. ఆ పోరాటాన్ని ముందుకు నడిపించి పార్టీలో నాయకులను ఒప్పించి మెప్పించి సాధ్యమయ్యేలా చేశారు యువనేత నారా లోకేష్. పార్టీలో కొత్త తరాన్ని తీసుకుని వస్తూ యువతని ప్రోత్సహిస్తూ ఈరోజు పార్టీలో నవతరంతో కూడిన కొత్త రక్తంతో తిరుగులేని శక్తిగా తెలుగుదేశం పార్టీ ఎదుగుతోంది అంటే దీని వెనుక ఉన్నది ఒక వ్యక్తి ఆలోచన శ్రమ ఆ యువశక్తి పేరే నారా లోకేష్ఈరోజు ఆయన అధిరోహించిన వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఒక్క రోజులో వచ్చింది కాదు.. ఎన్నో ఏళ్ల ఆయన కృషికి, శ్రమకు దక్కిన ఫలితం ఇది. రాజకీయ నాయకుల వారసులు పార్టీలోకి వస్తే పదవులు వాళ్ళని వెతుక్కుంటూ వస్తాయని అనుకుంటారు కానీ లోకేష్ గారి విషయంలో మాత్రం అలా జరగలేదు. ఆయన రాజకీయాల్లోకి రావాలని అనుకున్నప్పుడు పార్టీలో వెనుక నుంచి తన సేవలను అందించారు. ఒక సాధారణ కార్యకర్తగా పార్టీ మేనిఫెస్టోలో పథకాలకు సూచనలు చేస్తూ ఎన్నికల సమయంలో పార్టీ బ్యాక్ ఆఫీస్ కి కావలసిన సహకారాన్ని అందించారు.ఆ తర్వాత ఆయనలోని తెలివితేటలు,పోరాట పటిమ చూసి టీడీపీ అధిష్టానం యువనేత నారా లోకేష్ను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆనాటి నుంచి పార్టీలో అనేక విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మొదటిగా పార్టీ కార్యకర్తల కోసం సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేశారు. భారతదేశంలో ఏ రాజకీయ పార్టీకి అలాంటి వ్యవస్థ లేదు. అలాంటిది కార్యకర్తల కోసం ప్రత్యేక వ్యవస్థ సృష్టించి కార్యకర్తలకు అండగా నిలబడుతూ దేశానికే రోల్ మోడల్ గా నిలిచారు. అలానే కార్యకర్తల కోసం ఇన్సూరెన్స్ సిస్టమ్ను తీసుకొచ్చారు నారా లోకేష్. దేశంలోనే ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా కార్యకర్తలకు ఇన్సూరెన్స్ విధానాన్ని తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిందంటే ఆ ఆలోచన వెనుక ఉన్న వ్యక్తే నారా లోకేష్. ఇలా పార్టీలో బాధ్యతలు చేపట్టిన వెంటనే సరికొత్త ఆలోచనలతో కార్యకర్తలకు అండగా నిలబడుతూ వాళ్ళ మనసు గెలిచారు యువనేత నారా లోకేష్.ఆ తర్వాత ఆయన పట్టుదల, చేసిన సేవలను చూసి ప్రభుత్వంలో మంత్రిగా తీసుకున్నారు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు. అలా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తీసుకున్న ఐటీ, పంచాయతీరాజ్ శాఖలకు దేశంలోనే నెంబర్ వన్ గా అవార్డులను అందుకున్నారు. విమర్శకులకు తన పనితనంతో సమాధానం చెప్పారు.

## బాధితులకు భరోసా కేంద్రాలు కొండంత అండ ?
## కేంద్ర పనితీరును అడిగి తెలుసుకున్న అడిషనల్ డీజీపీ చారు సిన్హా?







కరీంనగర్ భరోసా కేంద్రం తనిఖీలైంగిక వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణంలో చేయూతను అందించి, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు 'భరోసా' కేంద్రాలు కొండంత అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర అడిషనల్ డీజీపీ సీఐడీ మరియు ఏసీబీ చారు సిన్హా పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కొత్తపల్లిలో ఉన్న 'భరోసా' కేంద్రాన్ని ఆమె సందర్శించి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను తనిఖీ చేశారు.?రికార్డుల పరిశీలన సిబ్బందికి సూచనలు:?కేంద్రంలోని ప్రతి విభాగాన్ని సందర్శించిన అడిషనల్ డీజీపీ, సిబ్బందితో మాట్లాడి పనితీరును సమీక్షించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు తక్షణ న్యాయ సహాయం, కౌన్సిలింగ్ అందించడంలో ఏమాత్రం జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.?శిక్షల శాతం పెరగాలి:?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.తెలంగాణ పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి సత్ఫలితాలను ఇస్తున్నాయి. లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కాగా ఆధారాలను సేకరించాలి. బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. 2024 డిసెంబర్లో ప్రారంభమైన ఈ కేంద్రం, బాధితులకు పోలీస్ స్టేషన్లు మరియు ఆసుపత్రులకు తిరిగే ఇబ్బంది లేకుండా ఒకే చోట అన్ని సేవలు అందించడం అభినందనీయమన్నారు.తనిఖీ అనంతరం భరోసా కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకటస్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పుల్లయ్య, ఎస్సై అనూష, భరోసా కేంద్రం సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం

సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఎస్పీ నరసింహ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. సమావేశం జరుగుతుండగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలల్ పవర్ ఎదుట మహిళ ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. మండలంలోని తాడ్వాయి గ్రామాన్ని ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ ప్రాజెక్టుగా అధికారులు కేటాయించారు. అయితే తాడ్వాయి గ్రామానికి చెందిన సునీత పేరుతో ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే మరొకరికి కేటాయించారాని పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి మహిళ ప్రయత్నించింది. పురుగుల మందు తాగడంతో హుటాహుటిన కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారుఏ. కాంగ్రెస్ నాయకులు రాజకీయ అండదండలతో సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది.

## ఆ డబ్బు ఇస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాం

సత్యవేడు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులు ఇప్పిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తామని ఎమ్మెల్యే ఆదిమూలం కుమారుడు సుమన్ అన్నారు. గురువారం అయన మీడియాతో మాట్లాడారు. గత ఎన్నికల్లో ఖర్చు పెట్టి నియోజవర్గంలో గెలిచాం. ఆ డబ్బులు తిరిగి ఇస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తామని అన్నారు. ఒక ఎస్సీ నియోజకవర్గంలో అగ్రవర్ణాల వ్యక్తిని ఇన్చార్జ్ ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. సత్యవేడు సీఐ రోజు ఇసుక,గ్రావెల్ అక్రమ రవాణాను దగ్గరుండి చేయిఇస్తున్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సత్యవేడు అమలు కావడం లేదు. మేము ఎన్నికలలో పెట్టినా ఖర్చును మాకు ఇవ్వాలి.. డబ్బులు పెట్టి కష్టపడి సీటు గెలిచామని అన్నారు. మేము ఖర్చు పెట్టిన డబ్బును మాకు తిరిగి ఇస్తే చాలు.. దళిత ఎమ్మెల్యేను వేధిస్తారా..? గౌరవం లేనప్పుడు పార్టీలో ఉండటం ఎందుకు..? నాన్నపై పార్టీలోని వారే కుట్రలు చేశారని సుమన్ ఆరోపించారు.

## ఢిల్లీ పర్యటనలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి



కడప మహిళా రిజర్వేషన్ బిల్లుపై పార్లమెంట్లో జరిగే చర్చలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం మహిళా ప్రజాప్రతినిధుల బృందం ఢిల్లీ చేరుకుంది. ఈ బృందంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొన్నారు.ఈ పర్యటనలో భాగంగా ఆమె పార్లమెంట్ ఉభయసభల సమావేశాలకు హాజరుకానున్నారు. అనంతరం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న ప్రధాని, స్పీకర్ ని మరియు కేంద్ర మంత్రులను కలిసి మహిళా ప్రజాప్రతినిధుల బృందం తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.

## కరీంనగర్ 12 వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఆధ్వర్యంలో మహిళల బైక్ ర్యాలీ



కరీంనగర్ కార్పొరేటర్ జయశ్రీ మాట్లాడుతూ మహిళలకు చట్ట సభల్లో 33%రిజర్వేషన్లు కల్పించే నారి శక్తి వందన్ చట్టంకు మద్దతుగా కరీంనగర్లో నారీశక్తి స్కూటీ ర్యాలీ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలోసరస్వతి, శోభ, కొల్లూరి స్వరూప, నూనె కోమల, సింగిరెడ్డి సమత, బుజ్జా సృజన, రమణ, స్వరూప, వాసుదేవ కాలనీ నుండి తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## మరోసారి ఎర్ర చెరువుకు నీటిని విడుదల చేసిన అధికారులు



కడప రానున్న వేసవికాలం దృష్ట్యా నీటి సమస్య రాకూడదన్న ఉద్దేశంతో నీటిని విడుదల చేయాలని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాల కాలంలో అనేకమార్లు ఎర్ర చెరువుకు నీటిని విడుదల చేయడం విశేషం. మైదుకూరు మున్సిపాలిటీలో వేసవి దృష్ట్యా నీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్తగా భాగంగా నీటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసారు. గతంలో వేసవి కాలంలో నీటి కోసం నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి టాంకర్లతో నీటిని ప్రజలకు అందించాల్సిన పరిస్థితి ఉండేది. నేడు ఆ పరిస్థితి లేకుండా మున్సిపాలిటీలో ఎక్కడా కూడా నీటి సమస్య లేదు మున్సిపాలిటీ అధికారులు అంటున్నార. మరోసారి నీటి విడుదల పట్ల మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు మైదుకూరు మున్సిపాలిటీ ప్రజలు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు

# ఎండాకాలంలో భక్తుల కోసం రోడ్డుపై కూల్ పెయింట్

బ్రహ్మంగారి మఠం ఎండాకాలంలో బ్రహ్మంగారి దర్శనార్థం కోసం వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చే ఈ యాత్రికులకు రోడ్డుపై కాళ్లు కాలుతాయని ఉద్దేశంతో పాలకొండ ఉండేందుకు రోడ్డుపై మఠం నిర్వాహకులు కూల్ పెయింట్ వేయడంతో ఇటు స్థానిక ప్రజలు అటు భక్తాదులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళితేజగద్గురు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠము నందు మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వేంకటాద్రి స్వాముల వారి ఆదేశాల మేరకు ఈ వేసవి కాలంలో స్వామివారి మఠం దర్శనానికి వచ్చే భక్తులకు కాళ్లు కాలకుండా కూల్ పెయింట్ వేయాలని మఠాధిపతుల వారు మేనేజర్ ఎన్ ఈశ్వర చారి గారిని ఆదేశించడం జరిగినది. మఠాధిపతుల ఆజ్ఞ మేరకు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి గారు భక్తుల సౌకర్యార్థం మఠం బస్టాండ్ నుండి సింహద్వారం వరకు మరియు వరుణ్ స్కూల్ నుండి సింహద్వారం వరకు, మఠం ప్రాంగణంలో కూడా భక్తుల సౌకర్యార్థం కూల్ పెయింట్ వేయడం జరిగినది. మఠాధిపతులు భవిష్యత్తులో మరిన్ని భక్తుల సౌకర్యాలు కలిగే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని భక్తులు మరియు పుర ప్రజలు కోరుకుంటున్నారు .

## ధాన్యం కొనుగోలు చేయాలని కమలాపూర్ రైతుల అందోళన

నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి దత్తత గ్రామం కమలాపూర్ లో రైతులు ఆందోళనకు దిగారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ధాన్యాన్ని కోసి నెలరోజులవు తున్న కాంటాలు చేయడం లేదంటూ రైతులు మండిపడ్డారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కలెక్టర్ వచ్చి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలంటూ రైతులు డిమాండ్ చేసారు.

# మైదుకూరు జాతీయ రహదారిపై కారు బీభత్సం



మైదుకూరు జాతీయ రహదారిపై కారు బీభత్సం సృష్టించింది. కడప -కర్నూల్ జాతీయ రహదారిపై కారును ఢీకొన్న వాహనం ముందువైపు ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ వ్యక్తులు దువ్వూరు మండలానికి చెందిన మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి గా గుర్తించారు. ఇరువురిని మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్ కు తరలించారు. అదే కారు చాపాడు మండలం పల్లగోలు వద్ద వ్యక్తిని ఢీకొనడంతో మైదుకూరుకు చెందిన కొండయ్య మృతి చెందాడ. కొండయ్య పని నిమిత్తం మైదుకూరు నుండి ప్రొద్దుటూరుకు వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం చేసిన వ్యక్తి కడప పట్టణం అక్కాయి పల్లెకు చెందిన కొట్టే ప్రశాంత్ గా గుర్తించారు. ప్రశాంత్ సాఫ్ట్వేర్ ఉగ్యోగి భార్య కాపురానికి రాలేదన్న టెన్షన్ లో వేగంగా కారు నడిపినట్టు సమాచారం. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు చాపాడు పోలీసులుతెలిపారు

## మంటల్లో ఆటో దగ్ధం

విజయవాడ వన్టౌన్ చేపల మార్కెట్ వద్ద ఆటో అకస్మాత్తుగా తగలబడింది. చూస్తుండగానే ఆటోనుమంటలు చుట్టుముట్టాయి. డ్రైవర్ ప్రాణభయంతో బయటకు పరుగులు తీసాడు. సమయస్పూర్తితో వ్యవహరించిన డ్రైవర్ మంటలను గమనించి వెంటనే ఆటోను నిలిపివేయడంతో ముప్పు తప్పింది. జనసంచారం ఎక్కువగా ఉండే మార్కెట్ ప్రాంతంలో మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురైయారు.

## తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తాం

### – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ కప్ 8వ ఎడిషన్ పోటీల విజేతలకు చెక్‌లు, ట్రోఫీలను హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్ అందజేశారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో సమగ్ర క్రీడా పాలసీ తీసుకురావాల్సిన అవసరం ఉందని, వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేయడంతో పాటు క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేసీఆర్ క్రికెట్ కప్ స్ఫూర్తితో వచ్చే ఏడాది కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ గులాబీ శ్రేణులను, కాకతీయ క్రికెట్ అకాడమీ సభ్యులను అభినందించారు.

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత 8 ఏండ్లుగా కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. హనుమకొండ జిల్లా పరిధిలోని పేద క్రీడాకారులకు చేయూతనందిస్తున్నామని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను, టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన కాకతీయ క్రికెట్ అకాడమీ బృందాన్ని అభినందించారు.

విజేతలకు చెక్‌లు, ట్రోఫీల ప్రదానం

కేసీఆర్ క్రికెట్ కప్ 8వ ఎడిషన్ పోటీల్లో టోర్నీ విన్నర్‌గా నిలిచిన 51వ డివిజన్ జట్టుకు, రన్నర్స్‌గా నిలిచిన 49వ డివిజన్ జట్టుకు కేటీఆర్ గారి చేతుల మీదుగా నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. డిపార్ట్మెంట్ క్రికెట్ విభాగంలో విన్నర్‌గా నిలిచిన అంజలి కిడ్నీ కేర్ సెంటర్ హాస్పిటల్ జట్టుకు, రన్నర్-అప్‌గా నిలిచిన సంకీర్తన హాస్పిటల్ జట్టుకు కూడా ట్రోఫీలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ క్రికెట్ అకాడమీ (ఐఅం) ఫౌండర్ చైర్మన్ ఫారుక్ అలీ, కే సి ఏ సభ్యులు మాజీద్, వీరు, సిరాజ్, రాజేష్, రాంబాబు, 51వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్ రావు, ప్రెసిడెంట్ ఫిరోజ్, 4వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, మూటిక రాజు, యాదగిరి, పులి రజనీకాంత్, జోరిక రమేష్, నయీముద్దీన్, ఇమ్మిడి రాజు, దువ్వ కనకరాజు, ఇస్మాయిల్, కేశోజు ప్రణయ్, చిన్నా, రాంమూర్తి, రాకేష్ యాదవ్, వినీల్ రావు తదితర డివిజన్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన మద్దికేర కేజీబీవీ విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన మద్దికేర కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి.

మద్దికేర: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రోజు విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మద్దికేర కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 33 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 94 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆమె తెలియజేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో శృతి 436, సంధ్య 423, రేఖ శ్రీ 409 మార్కులతో కస్తూరిబా పాఠశాల మొదటి మూడు స్థానాలలో నిలిచారని ఆమె తెలియజేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 33 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 100% ఉత్తీర్ణత సాధించారని ఆమె తెలియజేశారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఉషారాణి 960, కావేరి 933, అర్చన 932, రాజ్యలక్ష్మి 918 మార్కులతో ద్వితీయ సంవత్సర ఫలితాలలో సత్తా చాటారని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి అభినందించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత....

### "అరైవ్ అలైవ్ " కార్యక్రమంలో భాగంగా వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశాల మేరకు నాలుగవ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించారు.




ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వాహన డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని, కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని అన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం మరియు చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ మరియు బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగింది. అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు.

### మహిళల ఆరోగ్యమే.. సమాజ ఆరోగ్యం : కలెక్టర్ సత్య శారద

గీసుకొండ : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు ఆరోగ్యంగా ఉంటుందని, అదే విధంగా సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని కలెక్టర్ సత్య శారద అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, వివిధ శాఖల అధికారులతో, మండల సర్పంచులతో కొనయమాకుల రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ సత్య శారద పాల్గొని మాట్లాడారు. సమాజం బాగుండాలంటే విద్య, వైద్యం రెండూ ముఖ్యమని, సర్పంచులు వీటి పై దృష్టి సారించాలని కోరారు. పిల్లలు చదువుకోవడానికి ప్రశాంత వాతావరణం కల్పించాలని తల్లిదండ్రులను ఉద్దేశించి అన్నారు. తల్లిదండ్రుల కష్టం విలువను పిల్లలకు తెలిసేలా పెంచాలని సూచించారు. సర్పంచులు అందరూ నడుం బిగించి గ్రామాల్లో మంచి పర్యావరణం తీసుకువచ్చి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. నా కుటుంబం నిరుపేద కుటుంబం. నేను కట్టిన అత్యధిక యూనివర్సిటీ ఫీజు రూ. 600 మాత్రమే. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాను అని ఆమె తెలిపారు. రైతులు తగు జాగ్రత్తలు పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. సర్పంచుల సమస్యలను అధికారులకు చేరవేయడానికి వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఉయ్యాయుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంఈఓ రవీందర్, మండల సర్పంచులు రాజకుమార్, రడం భరత్, పేర్ల శ్రవణ్, యమునా ప్రవీణ్, గాలి యాకయ్య, వీరేందర్, వీరన్న, స్వరూప, దివ్యభారతి, మౌనిక, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం

### డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం అరైవ్- అలైవ్ కింద రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సును రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం ప్రమాదాలకు ముఖ్య కారణమని పేర్కొన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు, శారీరక పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గడువు దాటిన వాహనాలను రోడ్లపైకి రాకుండా చూడాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం తాగి వాహనాలు నడపకుండా చూడాలని పోలీస్ అధికారులు సూచించారు. వాహనదారులు బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన గోల్డెన్ అవర్ ఆస్పత్రికి తీసుకెళ్లే లోపు చేయాల్సిన ప్రాథమిక చికిత్స పై ప్రజలకు అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. మన పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఆర్టీసీ ఆర్ఎం రాజు మాట్లాడుతూ. మనదేశంలో ఏటా రెండు లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లో వెళ్లాలని వివరించారు. రవాణా శాఖ ఉప కమిషనర్‌పెద్దింటి పురుషోత్తం మాట్లాడుతూ. అతివేగం, అజాగ్రత్త, నిద్రలేమి, మైనర్లు వాహనాలు నడపడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ఎదిగిన పిల్లలు కళ్ళముందే చనిపోతే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదరహిత తెలంగాణకు కృషి చేయాలన్నారు. డిఎంహెచ్ఓ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీపీఆర్, ప్రథమ చికిత్స పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ మాట్లాడుతూ. రోడ్డు ప్రమాద బాధితుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రహవీర్ పథకానికి శ్రీకారం చుట్టాయన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించే అన్ని ఆసుపత్రుల్లో రహవీర్ కింద రూ. లక్షన్నర వరకు వైద్య సహాయం అందిస్తారని వివరించారు. క్షతగాత్రులను ఆస్పత్రుల్లో చేర్చిన వారికి రహవీర్ కింద 25 వేల బహుమతి అందిస్తారని తెలిపారు. తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నిబంధనలను విద్యార్థులు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నాటిక ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు, శాఖల అధికారులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యులు సిపిఆర్ చేసే విధానం చేసి చూపించారు. డ్రైవర్లకు సన్మానం:రోడ్డు ప్రమాదాలు జరగకుండావాహనాలు నడిపిన జిల్లాలోని ఆర్టీసీ, లారీడ్రైవర్లతో పాటు ప్రైవేటు విద్యాసంస్థల డ్రైవర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్డీవో మహేశ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ గంద్ర శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ వినోద్ స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేతా రెడ్డి, రోడ్డు రవాణా శాఖ , వైద్య,ఆర్ అండ్ బి అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.



## 6 గ్యారంటీల అమలు కోసం 1000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు

సిద్దిపేట రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం 6 గ్యారంటీల అమలు కోసం 1000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసిందని జిల్లా కలెక్టర్ కే.హైమావతి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో మండల స్థాయి సభ నిర్వహించారు. అందులో భాగంగా కొమరవెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కొమరవెల్లి మండల స్థాయి సభలో జిల్లా కలెక్టర్ కె.హైమావతి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల మండల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టిన ప్రజా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల వివరాలు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజులపాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని దానిలో భాగంగా ఈ నెల 2వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించామని, జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మండల స్థాయి సభను నిర్వహిస్తున్నామని అన్నారు. మే మాసంలో నియోజకవర్గ స్థాయి మరియు జిల్లాస్థాయి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. 99 రోజుల కార్యచరణలో భాగంగా ప్రతివారం ఒక డిపార్ట్మెంట్ థీమ్ ను తీసుకొని జూన్ 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని మొదటివారం ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైల్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించామని, తర్వాత హెల్త్ వీక్, ఇప్పుడు అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజల సురక్షిత ప్రయాణం కోసం వాహనదారులు తప్పకుండా రహదారి భద్రత నియమాలు పాటించాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాలు, డ్రగ్స్ నియంత్రన, రైతు సంక్షేమం, విద్యా కార్యక్రమాలు, క్రీడలు యువజన సంక్షేమం, మహిళా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై నిర్ణీత ప్రణాళిక ప్రకారం 99 రోజులలో నిర్వహిస్తామని తెలిపారు. రైతులు పంట మార్పిడి విధానం మరియు సేంద్రియ వ్యవసాయం చేసి పాటించి అధిక దిగుబడిని సాధించడంతోపాటు భూమి సారం పెరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలో కొత్తగా 25 వేల రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాత రేషన్ కార్డులలో 37 వేల మంది సభ్యులను చేర్చి ప్రతినెల 6580 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, జిల్లాలో 11241 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా 9954 ఇండ్ల గ్రౌండింగ్ జరిగిందని 204 కోట్ల రూపాయల బిల్లులను చెల్లించడం జరిగిందని కొత్తగా ప్రతి నియోజకవర్గానికి మరొక 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సబ్సిడీ కోసం 22 కోట్ల 83 లక్షల రూపాయలు సబ్జరీ అందించడం జరిగిందని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు వినియోగించుకున్న లబ్ధిదారులకు 152 కోట్ల రూపాయల విలువైన ఉచిత విద్యుత్ అందించడం జరిగిందనీ, రైతు భరోసా పథకం ద్వారా మూడు లక్షల పదకొండు వేల మంది రైతుల ఖాతాలలో 392 కోట్ల రూపాయలను తాజాగా జమ చేయడం జరిగిందని, 330 కోట్ల రూపాయలు మహిళల ఉచిత బస్సు ప్రయాణం కు చెల్లించడం జరిగిందని, పేద ప్రజల అభివృద్ధి, రైతుల సంక్షేమ, అభివృద్ధి కోసం 1 వెయ్యి కోట్ల రూపాయలు ఆరు గ్యారెంటీ ల ద్వారా జిల్లాలో ప్రభుత్వం ఖర్చు చేయడం తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్ వ్యవస్థను ప్రవేశపెట్టిందని దానిలో భాగంగా మర్కుక్ మండలంలో ఈ విద్యా సంవత్సరం నుండి తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొండపాక మండల కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో 16 ఎకరాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నదని ఈ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల జీవిత బీమా ప్రతి కుటుంబానికి లభిస్తుందని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ కాలేజీలలో కూడా ఉచిత మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయనున్నదని అదేవిధంగా ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్ తో పాటు ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టనున్నదని తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ వారి ద్వారా రహదారి భద్రత పై మరియు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా పౌష్టికాహారం తీసుకోవడంపై ప్రతిజ్ఞ చేయించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం ఎగ్జిబిషన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తాసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు సర్పంచులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై భారత రాష్ట్రపతికి ప్రతినిధిత్వ పత్రం: ది సిటిజన్స్ కౌన్సిల్ - సైబరాబాద్




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 16 ఎప్రిల్ 2026**భారత దేశ దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక అభివృద్ధికి, పన్నుల చెల్లించడంలో, జనాభా నియంత్రణలో ముందుంటూ, సమతుల్య ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలుగ కుండా మనుగడ సాగిస్తున్నది.

రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 81, 82 ప్రకారం జనాభా ఆధారంగా లోక్‌సభ స్థానాల పునర్విభజన చేయాల్సి ఉన్నప్పటికీ, జనాభా నియంత్రణలో ముందున్న ప్రత్యేకముగా దక్షిణాది రాష్ట్రాలు నష్ట పోకూడదనే ఉద్దేశంతో గతంలో ఈ ప్రక్రియను 2026 తర్వాతికి వాయిదా వేశారు. అయితే కేవలం జనాభా ప్రమాణాల ఆధారంగా స్థానాల కేటాయింపు జరిగితే ఉత్తర భారత రాష్ట్రాలకు ఎక్కువ స్థానాలు పెరగడం వల్ల పార్లమెంట్‌లో శక్తి సమ తుల్యత దెబ్బతినే అవకాశం ఉందని, దక్షిణ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందని మండలి పేర్కొంది, అందుకు పునర్విభజన ప్రక్రియలో దక్షిణ భారత రాష్ట్రాల పట్ల అన్యాయం జరిగే అవకాశం మెండుగా ఉందని ది సిటిజన్స్ కౌన్సిల్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో భారత రాష్ట్రపతికి ప్రతినిధిత్వ పత్రం సమర్పించినట్లు వెల్లడించింది.

ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 17 లోక్ సభ స్థానాలతో పోలిస్తే భవిష్యత్తులో ప్రాధాన్యత తగ్గే అవకాశం ఎంతైనా ఉందని ఆందోళన నేపథ్యంలో కౌన్సెల్ సభ్యులు డిమాండ్ చేస్తున్న విషయాలు:

ప్రస్తుత స్థితిని కొనసాగిస్తూ స్థానాల పునర్విభజనను వాయిదా వేయాలి

జనాభాతో పాటు ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రమాణాలను పరిగణలోకి తీసుకోవాలి

ఏ రాష్ట్ర ప్రాతినిధ్యమూ తగ్గకుండా చర్యలు తీసుకోవాలి

దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం సమతుల్య ఫెడరల్ వ్యవస్థను కాపాడాలని ది సిటిజన్స్ కౌన్సిల్ కోరడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి ఆరిఫ్ మొహమ్మద్, సభ్యులు కృషీద్, మల్లికార్జున, శాఫీక్ తది తరులు పాల్గొన్నారు.

## ఏటూరు నాగారం: డిగ్రీ కళాశాల లో ప్రవేశాలకు ఆహ్వానం.




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 16 ఏటూరు నాగారం** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటునాగారం డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.బి. రేణుక తెలిపారు.

ఈనెల 15 నుండి వచ్చే నెల 7 వరకు దోస్త్ ద్వారా మొదటి విడత ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి కొత్త కోర్స్(బి కమ్) బి ఎఫ్ ఎస్ ఐ ప్రారంభించడం జరిగింది కావున ఈ అవకాశాన్ని ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎస్మాను అమలు చేయడం మానవత్వానికే గొడ్డలి పెట్టు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 16 ఎప్రిల్ 2026**తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లో ఆర్టిసన్లు, అవుట్‌సోర్సింగ్ మరియు పీస్ రేట్ గా పనిచేస్తూ రెగ్యులరైజేషన్ లేకుండా, ఉద్యోగ భద్రత లేకుండా, తక్కువ వేతనాలతో పనిచేస్తు విద్యుత్ ప్రసార వ్యవస్థను నిలకడగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తున్న దినసరి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెసు పార్టీ తెలంగాణ ప్రభుత్వాన్ని కైవసం చేసుకొన్న తరుణంలో విద్యుత్ సేవలందిస్తున్న సుమారు 19,000 మంది కార్మికులను రెగ్యులరైజ్ చేయడం సముచితమైన నిర్ణయం అవుతుందని, ఇట్టి సమస్యపై సంబంధిత అధికారులు చర్చలు ప్రారంభించ కుండా, ఎస్మాను అమలు చేయడం మానవత్వానికే గొడ్డలి పెట్టని, దరిమిలా ప్రమాద బీమా నిలిపి వేయడం, ఉద్యోగాల నుంచి తొలగింపు హెచ్చరికలు జారీ చేస్తామని బెదిరించడం ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తి విరుద్ధం. అందుకు గాను తెలంగాణా ముఖ్యమంత్రి సంబంధిత విషయమై వెంటనే జోక్యం చేసుకొవాలని మణికొండ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పిర్యాదు పత్రం అంద జేయడం జరిగినది, అందులో

కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలి

కార్మికులతో తక్షణ చర్చలు ప్రారంభించాలి

బలవంతపు చర్యలను ఉపసంహరించాలి

సమస్యకు న్యాయమైన పరిష్కారం చూపాలి

కార్మికుల సమస్యలను సానుభూతితో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందనీ హితవు పలికిన భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, యాలల కిరణ్, భానుచందర్, సుమనళిని తది తరులు.

## కొత్త బోరు మోటారు ప్రారంభం.



వెల్దండ(భారత్ సమాచార్): వేసవి కాలం నీటి ఎద్దటీని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రం లో ప్రజల కు ఎలాంటి నీటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఆలోచన తో 5వ వార్డ్ లో గల బోరుకు కొత్త మోటార్ ను గురువారం వెల్దండ కాంగ్రెస్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్, గ్రామ ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వేసవి కాలం లో ఎవరు కూడా నీటి ఎద్దటీ తో బాధ పడకూడదనే ఆశయంతో కొత్త బోరు మోటార్ ను బిగించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీనివాస్,5వ వార్డు సభ్యులు రేవల్లి మానస రాజు,గుద్దటీ కిష్టల్ , , బొక్కల శ్రీనివాస్, అన్నెపు కృష్ణ, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు.

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 16 ములుగు**99 రోజుల 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా, గురువారం మల్లంపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన 'మండల సభ' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు, పథకాల ప్రయోజనాల గురించి లబ్ధిదారులు స్వయంగా వారి మాటలలోనే అందరికీ తెలియజేయడం జరిగిందని అన్నారు.

ప్రభుత్వం విద్య, సామాజిక భద్రత, మహిళల ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని నూతన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతుందని స్పష్టం చేశారు.

గతంలో కేవలం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకే మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేవారని, ఇప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. హైస్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు, ఉదయం పూట అల్పాహారం కూడా అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు.

దివ్యాంగులకు చేయూతను అందించాలనే లక్ష్యంతో ఇంటర్మీడియట్ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు, వారి సౌకర్యార్థం మోటరైజ్డ్ వాహనాలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' అనే నూతన పథకాన్ని ప్రవేశపెడుతుందని వెల్లడించారు.

రైతులు కేవలం వరిపైనే ఆధారపడకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే ఇతర పంటల సాగు వైపు దృష్టి సారించాలని, దీనివల్ల ఎరువుల వినియోగం తగ్గి భూసారం పెరుగుతుందని వివరించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, రైతులు కూడా దీనిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా ఎకరానికి 40 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, ఒక్కసారి సాగు చేస్తే మొదటి దిగుబడి నుంచి 30 సంవత్సరాల వరకు స్థిరంగా, నికరంగా ఆదాయం వస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కల మధ్య ఖాళీ స్థలంలో అంతర పంటలుగా పప్పు దినుసులను కూడా సేద్యం చేసుకోవచ్చని, దానికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని వివరించారు.

ఇంచర్ల గ్రామ శివారులో ఎర్రి గట్టమ్మ వద్ద పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ దశలో ఉందని, దీని ద్వారా 300 మందికి ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ సేద్యం చేసిన రైతులు స్థానికంగానే తమ పంటను



విక్రయించుకోవచ్చని పేర్కొన్నారు.

నూతన పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. మల్లంపల్లి మండలంలో నూతన మార్కెట్ యార్డ్, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం మరియు పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ కృపాకర్ , ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి , ఎంపీఓ, తాసిల్దార్, మండల స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆరోగ్య సేవలపై సమగ్ర సమీక్ష

### మాతృ-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఉమాగౌరి

**మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 16:**మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. ఉమాగౌరి నేతృత్వంలో, జిల్లాలోని డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు మరియు ప్రాథమిక / పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లతో నెలవారీ సమీక్ష సమావేశం 16 ఏప్రిల్ 2026 తేదీన ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి కార్యాలయం, కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించబడింది.

ఈ సమావేశంలో మాతృ ఆరోగ్యం, పోషణ, కుటుంబ నియంత్రణ, టీకాలు, సంక్రమణ మరియు అసంక్రమణ వ్యాధులు, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, సిబ్బంది వివరాలు మరియు ఖాళీలు, ఔషధాల నిల్వలు, బ్యాంక్ ఖాతాల నిర్వహణ, పెండింగ్ బిల్లులు, కాయకల్ప కార్యక్రమం తదితర ముఖ్య అంశాలపై సంబంధిత ప్రోగ్రామ్ అధికారుల ద్వారా సమగ్ర సమీక్ష నిర్వహించబడింది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా.ఉమాగౌరి మాట్లాడుతూ, వైద్యాధికారులు తప్పనిసరిగా ఎ బి హెచ్ ఎ అటెండెన్స్‌ను సమయానికి నమోదు చేసి సంబంధిత గ్రూపులో పోస్టు చేయాలని, లేకపోతే



కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో అవసరమైన ప్రాథమిక మందులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, గడువు సమీపంలో ఉన్న మందుల కోసం ప్రత్యేక కార్నర్ ఏర్పాటు చేయాలని, గడువు ముగిసిన మందులను నిబంధనల ప్రకారం డిస్పోజ్ చేయవలసిందిగా ఆదేశించారు.ప్రతి పి ఎచ్ సి/యు పి ఎచ్ సి లో అప్డేటెడ్ ఇ డి డి క్యాలెండర్‌ను ప్రదర్శించవలసిందిగా, చిన్నపిల్లల టీకా కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం కచ్చితంగా నిర్వహించవలసిందిగా సూచించారు. గర్భిణీ స్త్రీల సేవలు, ముఖ్యంగా రక్తహీనత మరియు హై రిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రసవ సేవలను జాగ్రత్తగా నిర్వహించడం ద్వారా మాతృ మరణాలు నివారించవలసిందిగా తెలిపారు.

టీబీ మరియు ఎన్ సి డి సంబంధిత రోజువారీ సేవలను నిర్లక్ష్యం చేయరాదని, ప్రతి ఆరోగ్య కేంద్రం కనీస ప్రమాణాలను పాటిస్తూ అవసరమైన పరికరాలు, మందులు అందుబాటులో ఉంచాలని, అవసరమైతే జిల్లా అధికారులను సంప్రదించాలని సూచించారు.

అలాగే, జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల వివరాల కోసం సర్వే నిర్వహించి, ఒక నెలలోపు నివేదికను డి ఎమ్ ఎచ్ ఓ కార్యాలయానికి సమర్పించవలసిందిగా ఆదేశించారు.

ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డా. శ్రీదేవి, డా. గీతా, డా. చంద్రకళ, డా. లావణ్య, డా. కౌశిక్, డిప్యూటీ డెమో వసంత కుమారి మరియు సురేష్ జిల్లా క్వాలిటీ మేనేజర్, అలాగే జిల్లాలోని అన్ని పి ఎచ్ సి ఱ యు పి ఎచ్ సి వైద్యాధికారులు పాల్గొనడం జరిగినది.

## ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు మంత్రాలయం మండలం , చిలకలడోణ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు, పరిస్థితులను తెలుసుకున్నారు. మంత్రాలయం దర్శనానికి వస్తూ కర్ణాటకకు చెందిన 8 మంది ప్రాణాలు కోల్పోవడం భాధకరం అన్నారు. బొలెరో వాహనం రెడిమిక్స్ ట్యాంకర్ ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రమాదంపై ఇప్పటికే కేసు నమోదు చేశామన్నారు. ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని, సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కర్నూలు ఎస్పీ తో పాటు ఎమ్మిగనూరు టౌన్ సిఐ శ్రీనివాసులు, మంత్రాలయం ఎస్సై మల్లికార్జున ఉన్నారు.

# శ్రీ చైతన్య ఆటనమస్లో రికార్డు స్థాయి ఫలితాలు









**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 16 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక పొన్నేకల్లోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ విడుదల చేసిన ఆటనమస్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలు విశేష విజయాన్ని నమోదు చేశాయి. ఈ ఫలితాలను కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ విడుదల చేశారు. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత పర్యవేక్షణ శ్రీ చైతన్య విద్యా విధానంలో ముఖ్య భాగమని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ ఫలితాలలో తాళ్లపల్లి భానుస్ 9.65 ఎస్ జి పి ఏ సాధించగా, 6 మంది 9.5 ఎస్ జి పి ఏ 43 మంది 9 ఎస్ జి పి ఏ పైగా సాధించారు జేఎన్టీయూ హైదరాబాద్ పరిధిలో ఈ స్థాయి ఫలితాలు మా విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఇండస్ట్రీ నిపుణులు, జెఎన్టీయూ ప్రొఫెసర్లు, మా అధ్యాపకులు రూపొందించిన నూతన సిలబస్ అనుగుణంగా అధ్యాపకులు సిద్ధం చేసిన మైక్రో షెడ్యూల్ మరియు స్టడీ మెటీరియల్ విద్యార్థుల విజయానికి ప్రధాన కారణమని వివరించారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య గారు మాట్లాడుతూ సిలబస్ మార్పులకు అనుగుణంగా అధ్యాపకులకు నిరంతరం శిక్షణ అందిస్తున్నామని, అదే విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలకు నాంది అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ నర్సిరెడ్డి, డీన్ డాక్టర్ వి. సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ & ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇన్చార్జ్ కృష్ణ ప్రసాద్, విభాగాధిపతులు డాక్టర్ ప్రణతి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ చార్యులు తదితరులు పాల్గొన్నారు

# ఫైర్ సేఫ్టీ పై అవగాహన కలిగి ఉండాలి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 16**మండల కేంద్రంలోని తాళ్ల గడ్డ నివాసాల మధ్య కూడలిలో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ సిబ్బంది ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యక్ష డెమో నిర్వహించి వివరించారు.

గ్యాస్ లీకేజీ జరిగితే ఎలా గుర్తించాలి, అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి వంటి అంశాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ఫైర్ సేఫ్టీ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంప్రదించాల్సిన ఫైర్ సర్వీస్ టోల్ ఫ్రీ నంబర్ 101 అని, అలాగే స్థానిక ఫైర్ స్టేషన్ నంబర్ 8712685772 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పి. శ్రీనివాస్, కృష్ణకాంత్ , ఆర్. అనిల్ , పి. మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపటానికి నివాళులర్పించిన మండల నాయకులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 16 ఏటూరు నాగారం** మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, చిటమట రఘు ఆధ్వర్యంలో. ఏటూరునాగారం మండలం,షాపెల్లి గ్రామ సర్పంచ్ రాందేని రాజు గారి నానమ్మ సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, దశదినకర్మ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు...

ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, పడిదల హన్మంత్,గ్రామ కమిటీ అధ్యక్షులు కుక్కల రామయ్య,వావిలాల సుదర్శన్,కోమిరే రాములు, ఎల్లయ్య, నర్సింగరావు,యాలం నారాయణ,రమేష్,లక్ష్మయ్య, బిక్షపతి, బక్కయ్య, రాములు గౌరమ్మ, అమృత, చంటి తదితరులు పాల్గొన్నారు...

# సీనియర్ జర్నలిస్టుకు పుట్టినరోజు శుభాకాంక్షలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 16 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** జోగిపేట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, రాంబాబు జన్మదిన పురస్కరించుకొని, మైనారిటీ సీనియర్ నాయకులు, మహమ్మద్ అబేద్, రాంబాబుకు ఆయన నివాసంలో శాలువాతో గజమాలతో సన్మానించి, ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ, ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో,ఎండి ఉమర్, ఎండి హుస్సేన్,పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.....

# ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక.

## 99 రోజులలో మండల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల నాయకులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 16** ఏటూరు నాగారం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిఈ సందర్భంగా చిటమట రఘు, గుడ్ల దేవేందర్, వావిలాల ఎల్లయ్య మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ గౌరవ మంత్రిమండలి,మంత్రి సీతక్క 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చాలా దోహద పడిందని గ్రామాలలో నెలకొన్న సమస్యలు అన్నీ కూడా నెరవేరయని అన్నారు.గ్రామాలలో గ్రామసభల ద్వారా వివిధ శాఖలకు చెందిన అధికారులు ఒకే దగ్గర ఉండడంతో కరెంటు సమస్య గాని నీటి సమస్య గాని ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు బిల్లుల సమస్యలు గానీ వందరోజుల పనికి ఎన్ఆర్ఈజీఎస్ సంబంధించిన పెండింగ్ బిల్లుల సమస్యలు గానీ రెవెన్యూ సమస్యలు గానీ వ్యవసాయం సంబంధించిన సమస్యలు గానీ ఆయా శాఖలకు చెందిన మండల అధికారులచే పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యాయని ప్రగతి ప్రణాళిక ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని అన్నారు. వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు మంజూరిఖై మహిళా గ్రూపులకు సంబంధించిన వడ్డీ రుణాలపై పూర్తిస్థాయిలో మహిళా సంఘాలు పనిచేస్తున్నాయని లాభాల బాటలో మహిళా సంఘాలు నడుస్తున్నాయని అన్నారు...ఈ కార్యక్రమంలో సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో బిజినపల్లి,తిమ్మాజిపేట సర్పంచులకు ఘన సన్మానం....



బిజినపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు ఇటీవల నూతనంగా ఎంపికైన ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచులను క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సన్మానించినట్లు క్లబ్ జిల్లా అధ్యక్షులు నాగం చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు గాడి సురేందర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్ మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచులు సహకరిస్తే 365 రోజులపాటు 365 సేవ కార్యక్రమాలలోకోరిన గ్రామాలలో భాగస్వాములు అవుతామని అన్నారు. బిజినపల్లి,తిమ్మాజీపేట చెందిన 120 మంది సర్పంచ్ లు,ఇతర ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కతాలప్ప,ఎమ్మార్వో మునిరోదీన్, ప్రత్యేక అధికారి రాజేశ్వరి,క్లబ్ సభ్యులు రమణకుమార్,సూర్య కళ,పోల శ్రీనివాసులు, కేవీ ప్రసాద్,నాగిరెడ్డి, శ్రీనివాసచారి,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ కి చెందిన కొణతాలపల్లి పార్థ సాయి అన్వేష్ సీబీఎస్సీ ఫలితాలలో జయకేతనం



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 16 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా బోనకల్ కు చెందిన కొణతాలపల్లి పార్థ సాయి అన్వేష్ తల్లిదండ్రుల పేరు కొణతాలపల్లి నాగేశ్వరరావు కృష్ణవేణి ఖమ్మం హార్వెస్ట్ స్కూల్లో సిబిఎస్సి టెన్త్ క్లాస్ ఫలితాలలో 500 మార్కులకి 467 సంపాదించాడు ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ నేను ఉత్తమైన ఫలితాలు సాధించడానికి స్కూల్ యాజమాన్యం మరియు

పేరెంట్స్ తోడ్పడ్డారని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థి కి తల్లిదండ్రులు కు స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా తోటి మిత్రులకి బంధువులకి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు

## నూతన గ్రంథాలయ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 16(ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలోని, నూతన గ్రంథాలయ ప్రారంభోత్సవం కొరకు, చేసే ఏర్పాట్లను, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అంజయ్య పరిశీలించారు, 60 లక్షలతో చేపట్టిన, నూతన గ్రంథాలయ భవనం ఈనెల 18,న రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ, ప్రారంభిస్తారని, అందుకు కావలసిన ఏర్పాట్లను, పరిశీలించారు, అలాగే గ్రంథాలయం భవనంలో, కంప్యూటర్ సిస్టం కూడా ప్రారంభించినట్లు తెలిపారు, అలాగే జిల్లాలోని నారాయణఖేడ్,రాయికోడ్, తదితర ప్రాంతాలలో, నూతన గ్రంథాలయాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు, గ్రంథాలయాల ప్రారంభోత్సవానికి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్, ఎండి, రియాజ్, హాజరవుతారని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహణ అధికారి, రాజ్ కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

## న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డి పై పోలీసుల దాడిని ఖండించిన సత్తెనపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు

సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, అనంతపురం న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డి పై పోలీసులు దుర్భాషాలాడి తీవ్రంగా దాడి చేయటాన్ని సత్తెనపల్లి న్యాయవాదులు ఖండించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో, సత్తెనపల్లి బార్ అసోసియేషన్ కార్యవర్గం తీర్మానం మేరకు గురువారం సత్తెనపల్లి లోని నాలుగు న్యాయస్థానాల్లో విధులు న్యాయవాదులు బహిష్కరించి తాలూకా న్యాయస్థాన ప్రాంగణంలో ఉన్న న్యాయదేవత విగ్రహం వద్ద గుమిగూడి నినాదాలు చేశారు. “వర్ధిల్లాలి న్యాయవాదుల ఐక్యత “ ఖండించండి అనంతపురం న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డి పోలీసులదాడిని “ శిక్షించాలి కనగానపల్లి పోలీసులును “కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని “అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ మరియు అనేక మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

# మర్పల్లి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి 99 రోజుల కార్యచరణ ప్రణాళిక సమావేశం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 16 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి మండల స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణ ప్రణాళికలో భాగంగా మండల స్థాయి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మర్పల్లి ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు, ప్రజా పాలనలో భాగంగా అన్ని డిపార్ట్మెంట్ల వారు వారికి సంబంధించిన పూర్తి డాటాను సమావేశంలో ప్రజెంటేషన్ చేయడం జరిగిందని తెలిపారు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు గృహ నిర్వాహక ఏ ఈ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఐకెపి డిపార్ట్మెంటు విశాఖ ఫారెస్ట్, హెల్త్ డిపార్ట్మెంట్ ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ ఇలా మండల స్థాయిలో ఉన్న అన్ని డిపార్ట్మెంట్స్ వారు నివేదిక మండల స్థాయి ప్రజా పాలన లో ప్రజెంటేషన్ చేయడం జరిగిందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల క్షేమం కోరే ప్రభుత్వం ప్రజల పాలనలో భాగంగా గ్రామాల్లో వచ్చిన ప్రతి సమస్యకు తప్పకుండా పరిష్కారం ఉంటుంది ప్రజల సమస్యలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తుందని తెలిపారు ఈనాడు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మన ప్రియతమ నాయకులు తెలంగాణ శాసనసభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో అన్ని గ్రామాల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు శరవేగంగా ముందుకు దూసుకెళ్తున్నాయని తెలిపారు తెలంగాణ లో ఇందిరమ్మ ఇల్లు ఉచిత కరెంటు రుణమాఫీ రైతు బంధు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ ఇలా కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజలకు వే న్నట్టు ఉండి ప్రభుత్వం ప్రజలకుసహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు తెలంగాణలో విద్య వైద్యం ఆరోగ్యపరంగా చూసినట్లయితే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు గురించి ప్రభుత్వ పాఠశాల పరివర్తన ప్రతిష్టమైన వ్యవస్థను ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులకు అందించాలని తెలంగాణ ప్రభుత్వం దృఢ సంకల్పంతో కృషి చేస్తుందని తెలిపారు ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఇంకా అక్కడక్కడ కొన్ని లోటుపాటులను సవరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు పూర్తిస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రజలకు కృషి చేస్తుందని తెలిపారు కార్యక్రమానికి ముఖ్య అతిథులు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, స్థానిక మర్పల్లి సర్పంచ్ మధుగు రామేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో పురుషోత్తం, ఎం ఈ ఓ బి అశోక్, సబ్ ఇన్స్పెక్టర్ రవుఫ్, పెద్దలు సుభాష్ యాదవ్, ఏపీఓ అంజిరెడ్డి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు, ఏపీఎం బి సమ్మయ్య, హెల్త్ డిపార్ట్మెంట్ మానస హర్ష, ఇలాఅన్ని డిపార్ట్మెంట్ల అధికారులు వివిధ గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్లు వివిధ గ్రామాల సెక్రటరీలు అంగన్వాడి టీచర్స్ ఆశా వర్కర్స్ అధికారులు అనధికారులు మండల స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని మర్పల్లి మండల అధికారి ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు



# బంటువారం ప్రజా పాలనలో పాల్గొన్న తెలంగాణ శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 16(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా;**బంట్వారం మండల కేంద్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అనంతరం బంట్వారం మండలంలోని లబ్ధిదారులకు 19 కళ్యాణలక్ష్మీ, 9 షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అలాగే, మొమిన్‌పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో 79 కళ్యాణలక్ష్మీ, 9 షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ప్రజాపాలన సమావేశంలో అధికారులు ప్రజాప్రతినిధులు ఆయా డిపార్ట్మెంట్ వారు లబ్ధిదారులు నాయకులు పెద్దలు మహిళా సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు

# హైదరాబాద్ AISSIMC ట్రోఫీని కైవసం చేసుకున్నపాంథర్స్



హైదరాబాద్, ఏప్రిల్ 16.ఈరోజు ఇక్కడ జరిగిన AISSIMC ప్రీమియర్ లీగ్ ం20 2026 అండర్ 16 టోర్నమెంట్‌లో, హైదరాబాద్ పాంథర్స్ 189 పరుగులు చేసి, సంగారెడ్డిలోని అక్షర క్రికెట్ అకాడమీని ఓడించి ట్రోఫీని గెలుచుకుంది. హైదరాబాద్ పాంథర్స్ కెప్టెన్ ఎస్.ఎం. హసన్ సయీద్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మరియు మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు. ఫైనల్స్‌లో అతను 32 పరుగులు చేసి, 6 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ఇతర ఆటగాళ్లు చేసిన పరుగులు: సాయి నాయక్ 23 పరుగులు, రవి నాయక్ 17 పరుగులు, చింటు 15, ముస్తఫా 36, ఫహద్ అహ్మద్ 0, ఫైజాన్ 39, రహీన్ 16, తమీమ్ 12, అహ్సాన్ 9 పరుగులు. స్పిన్నర్ సమద్ 4 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశాడు. ముఖ్య అతిథి, సీనియర్ హైకోర్టు న్యాయవాది వి. వంశీ కృష్ణ విజేత జట్టుకు ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిన్న తరహా పరిశ్రమల మైనారిటీల కమిటీ అధ్యక్షుడు ఎస్. జెడ్. సయీద్, కోచ్ రియాజ్, అక్షర క్రికెట్ అకాడమీ కెప్టెన్ రోహిత్ కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న విద్యుత్తు ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల సమ్మె.

జిల్లా వ్యాప్తంగా విధులు బహిష్కరించిన కార్మికులు
విఫలమైన ఉన్నతాధికారులతో జరిగిన జేఏసీ చర్చలు
సమ్మె కొనసాగించడానికి నిర్ణయించిన కార్మికులు
మద్దతు కొనసాగించిన యూనియన్లు.
పాల్గొని ప్రసంగించిన రాష్ట్ర సిఐటియు ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 16 (ప్రజాబలం)** ఖమ్మం గత తొమ్మిది రోజులుగా విధులు బహిష్కరించి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ , పీసి రేటు కార్మికులు విద్యుత్ శాఖలలో సగానికి పైగా వివిధ పేర్లతో ఉన్న కార్మికులు తమ కోరికల కోసం అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న తమను పర్మనెంట్ చేయాలని, మరియు పీసు రేటు కార్మికులైన మీటర్ రీడర్లు, బిల్ కలెక్టర్లు కు కనీస







వేతనాలు ఇవ్వాలని, ఆన్ మేన్ కార్మికులు ఆర్టిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ విధులు బహిష్కరించి ఖమ్మంలో టెంటు వేసి తమ నిరసనను కొనసాగిస్తున్నారు ఇదేవిధంగా మధిర ,సత్తుపల్లిలో కూడా ఈ యొక్క టెంట్లు చేయడం జరిగింది న్యాయమైన తమ కోరికలు తీర్చాలని తమ కోరికలు తీర్చడం వలన సంస్థలపై ఆర్థిక భారం పడదని ఈ సందర్భంగా వారు గుర్తు చేసిన్నారు. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న వారిని యాజమాన్యం ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు వీరి డిమాండ్ కు ఐ ఎఫ్ టి యు నాయకులు రామయ్య ,శాఖ నాయకులు ఎం.సత్యనారాయణ రెడ్డి ఎం ప్రసాద్, పి.సురేష్.బి.ఉపేందర్, నాగేశ్వరరావు లతోపాటు, ఆర్టిజన్ జేఏసీ నాయకులు యుగంధర్, అన్వర్ ,రామకృష్ణ, పాషా, గంట శ్రీను లు నాయకత్వం వహించినారు మహిళా సోదరీమణులు అనేకమంది హాజరైనారు

# జీవితాన్ని ప్రతిబింబించేది నాటకం

## –ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

కడప జీవితాన్ని ప్రతిబింబించేది నాటకమైతే నాటకానికి ప్రతిస్పందించేది జీవితమని,నాటకం ఆహ్లాద కరమైందని, సర్వజనామోదయోగ్యమైందని ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం కడప శంకరాపురం శాంతినికేతన్ హై స్కూల్ లో తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరి వీరేశలింగం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నాటక రంగంలో తొలి నాటక కర్త,తొలి దర్శకుడు,తొలి ప్రదర్శకులైన కందుకూరి జన్మదినాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007 నుండి తెలుగు నాటకారంగ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించడం సముచితమన్నారు.నవయుగ వైతాళికులైన కందుకూరి వీరేశలింగం ఆనాటి ప్రజల మనోభావాల్లో మార్పులు తెస్తూ సమాజాన్ని సంస్కరించాలని నాటకాలు రాశారని, ఆయన రచించిన 16 నాటకాల్లో బ్రహ్మ వివాహం,వ్యవహార ధర్మ బోధిని లాంటి ప్రహసనాలు, అభిజ్ఞాన శాకుంతలం, రత్నావళి వంటి సంస్కృతానువాదాలు, చమత్కార రత్నావళి, కళ్యాణ కల్పవల్లి మొదలైన ఆంగ్లానువాదాలు, ప్రహ్లాద, సత్య హరిశ్చంద్ర వంటి పౌరాణిక నాటకాలు ఉన్నాయని, ఆయన వివేకవర్ధిని పత్రిక ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చేటందుకు కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా నాటక రంగానికి కృషి చేస్తున్న రంగస్థల కళాకారులు పూర్వ శాసనమండలి సభ్యులు పోచం రెడ్డి సుబ్బారెడ్డి, శాంతినికేతన్ హై స్కూల్ యజమాని ఇలియాస్ రెడ్డి,డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, అరుణ కుమారి, స్వర్ణ సీతా రామ సుబ్బయ్య లను ఘనంగా సన్మానించారు. పోచం రెడ్డి సుబ్బారెడ్డి,ఇలియాస్ రెడ్డి గార్లు స్పందిస్తూ అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా పౌరాణిక,చారిత్రక,సాంఘిక నాటకాల్లో పలు పాత్రలు పోషించామని, ఈరోజు నాటక రంగ దినోత్సవ సందర్భంగా ఈ సన్మానం పొందడం సంతోషంగా ఉందన్నారు. వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ సత్య హరిశ్చంద్రుడు, శ్రీకృష్ణుడు వంటి మహోన్నత వ్యక్తిత్వాలు కలిగిన పాత్రలను పోషించడం నా పూర్వజన్మ సుకృతమన్నారు.అరుణ కుమారి ప్రసంగిస్తూ నేను 12 సంవత్సరాల వయస్సులోనే ద్రౌపది పాత్రను పోషించానని, పౌరాణిక నాటకాల్లో ఉన్న స్త్రీ పాత్రలన్నీ దాదాపుగా పోషించానని, గరుడ, నంది బహుమతులు అందుకున్నానన్నారు, రామసుబ్బయ్య మాట్లాడుతూ నా జీవితాన్ని నాటకరం గానికి అంకితం చేశాననే ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పాలెం వేణుగోపాల్, దాసరి సుధాకర్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# పర్ధాన్ గూడ వద్ద బైక్ ను ఢీకొన్న టాటా మ్యాజిక్

కాగజ్ నగర్ : మితిమీరిన వేగం ఇద్దరు ప్రయాణికుల ప్రాణాల మీదకు తెచ్చింది. పట్టణ శివారులోని ప్రధాన్ గూడ సమీపంలో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. ఎదురెదురుగా వస్తున్న టాటా మ్యాజిక్, బైక్ బలంగా ఢీ కొనడంతో రహదారి రక్తసిక్తమైంది. కాగజ్ నగర్ పట్టణం నుండి సిర్పూర్ ద్విచక్ర వాహనం పై వెళ్తున్న జగన్, శిల్ప అనే ఇద్దరు వ్యక్తులు తమ బైక్ పై ప్రధాన్ గూడ మలుపు వద్దకు చేరుకోగానే, ఎదురుగా అతి వేగంగా దూసుకొచ్చిన టాటా మ్యాజిక్ వాహనం వారిని అమాంతం ఢీ కొట్టింది. ఈ భీకర ప్రమాదంలో బైక్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జవ్వగా, బైక్ పై ఉన్న ఇద్దరు తీవ్రగాయాలతో రోడ్డు పై పడి విలవిల్లాడారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను కాగజ్ నగర్ లోని ప్రజాలైఫ్ కేర్ హాస్పిటల్ కు తరలించారు. జగన్, శిల్పలకు తల, కాళ్ల భాగాల్లో తీవ్రగాయాలు కావడంతో వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం వైద్యులు వారికి అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తున్నారు. కాగజ్ నగర్ సిర్పూర్ రహదారి పై వాహనాల వేగానికి అడ్డు అదుపు లేకుండా పోతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మలుపుల వద్ద డ్రైవర్ల అజాగ్రత్త అమాయకుల ప్రాణాలను బలితీసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com